ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

సోమవారం 2 నవంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 137 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ఏపీకి మరో తుపాను ముప్పు

ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు

బంగాళాఖాతంలో తుపానుగా మారిన వాయుగుండం

బాపట్ల వద్ద తీరం చేరే అవకాశం

అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు

2





ఎమ్మెల్యేల అసమ్మతి గళం

ఒమర్ ప్రభుత్వానికి 25 మంది ఎమ్మెల్యేల అల్టిమేటం

2

ముగిసిన ఏపీ మున్సిపల్ ఎన్నికలు



ఓట్ల లెక్కింపునకు పటిష్ఠ ఏర్పాట్లు: ఎస్ఈసీ 3న కౌంటింగ్

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ముగిసిది. రాష్ట్రంలోని 92 పట్టణ స్థానిక సంస్థలకు జరిగిన పోలింగ్ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా అధికారికంగా తెలియజేశారు. నిర్ణీత సమయం ముగిసే సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లకు మాత్రం తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఛాన్స్ ఇచ్చామని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థలకు నిర్వహించిన పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసిందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలియజేశారు.

అమరావతి, నవంబర్ 1 (సింగిడి)

2



ఇది అచ్చ కాంగ్రెస్ కాదు..

లుచ్చా కాంగ్రెస్

ఆదిలాబాద్‌లో కేటీఆర్ ధ్వజం

750 టీఎంసీల నీళ్లు పోయినా మోటార్లు ఆన్ చేయలేదు

రేవంత్ పాలనపై తీవ్ర విమర్శలు

2



కరువు లేదట...
వరి వేయద్దట

యాసంగి 90వేల ఎకరాలు బీడు

ప్రకటనలో మాత్రం లేదు

సిత్రాల అధికారులు.. విచిత్రాల పాలకులు

త్రిశంకు స్వర్గంలో పెద్దపల్లి రైతాంగం

జిల్లా చుట్టూ కాలువలు అయినా ఆగని నీళ్లు



తలాపున గోదారి.. చుట్టూ నీటి కాలువలు.. పెద్ద ఎత్తున పంట పొలాలు.. ఇది పెద్దపల్లి వ్యవసాయ పరిస్థితి. కానీ ఈసారి వర్షాభావ పరిస్థితుల వల్ల వరి వేయొద్దని మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించారు.దీని అర్థం కరువు ఉన్నదని. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు జిల్లాల్లో మాత్రం పెద్దపల్లి పేరు లేదు. ఈ లెక్కన పెద్దపల్లిలో పంటలు ఎక్కువ పండుతున్నట్టా.. లేక అధికారులు, పాలకులు ఏమైనా సిత్రాలు చేస్తున్నట్టా...

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 1(సింగిడి)

2

పెద్దపల్లి జిల్లా పేరు చెప్పగానే గుర్తొచ్చేది గోదావరి తీరం, ఎస్సారెస్పీ (శ్రీరామ్‌సాగర్) కాలువలు, ఎల్లంపల్లి ప్రాజెక్టు, నంది మేడారం, గాయత్రి వంటి భారీ పంపుహౌస్‌లు. ఈ భౌగోళిక, సాంకేతిక వసతుల ఆధారంగానే ఖరీఫ్‌లో ఏకంగా 2లక్షల 43వేల 601 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు అవగా అందులో 1లక్షా 80 వేల ఎకరాల్లో వరి పంట సాగైంది. వరి దిగుబడి గత వానాకాలం సీజన్ల కన్నా అధికంగా ఉండడంతో రికార్డు స్థాయిలో దిగుబడి రానుంది అని అధికారులు చెబుతున్నారు. ఇదే ఇప్పుడు జిల్లాలో ఒక్క కరువు మండలం కూడా లేకుండా చేసేందుకు కారణం అయింది.



నారెడ్కో..
నగరంలో 'రియల్' ప్రాపర్టీషో

నిర్మాణరంగానికి ఊపు.. ఘనంగా ముగిసిన మూడవరోజు ప్రదర్శన !

భారీగా హాజరైన బిల్డర్లు... 500కు పైగా ప్రాజెక్టుల షో

ఒకే వేదికపై విస్తృత అవకాశాలు

రియల్ ఎస్టేట్ జీడీపీ వాటా 7 నుంచి 13 శాతానికి..

2030 నాటికి భారీ వృద్ధి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2

(హైదరాబాద్ బ్యూరో – సింగిడి)

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో పెట్టుబడి అవకాశాలు, నిర్మాణ రంగ విస్తరణకు వేదికగా నిలిచిన 16వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో–2026 ఘనంగా ముగిసింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శనలో 75 మంది బిల్డర్లు, ఐదు ఆర్థిక సంస్థలు, 10 అనుబంధ సంస్థలు పాల్గొన్నాయి. అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాటెడ్ డెవలప్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలకు చెందిన 500కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులకు ఒకే వేదికపై ప్రాజెక్టులను పరిశీలించి, పెట్టుబడి అవకాశాలను అంచనా వేసే అవకాశం లభించింది. కాగా ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

2030 నాటికి జీడీపీలో 13 శాతం వాటా: కిషన్ రెడ్డి

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 2026 గ్లోబల్ రియల్ ఎస్టేట్ ట్రాన్స్‌పరెన్సీ ఇండెక్స్‌లో భారత్ టాప్ 30లో స్థానం సంపాదించిందని, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో రియల్ ఎస్టేట్ రంగం 7 శాతం వాటా కలిగి ఉండగా, 2030 నాటికి ఇది .....మిగతా 2లో

అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్

బట్టబయలు

నిందితుల చెర నుంచి 43 మంది మహిళలకు విముక్తి కల్పించిన పోలీసులు

ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు

2

నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు.

హైదరాబాద్, నవంబర్ 1 (సింగిడి)

బీఆర్ఎస్‌లో టికెట్ ఫైట్..?

హన్మకొండ 'కారు'లో అంతర్గత అసంతృప్తి

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై భిన్నాభిప్రాయాలు

ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్

సమావేశంలో వాకౌట్‌తో విభేదాల చర్చ

ఎన్నికల వేళ సమన్వయంపై గులాబీ పార్టీలో కలవరం

2

రాష్ట్రమంతటా బిఆర్ఎస్ గాలి వీస్తున్న నేపథ్యంలో ఆ పార్టీలో ప్రజా ప్రతినిధుల హోదా కోసం ఆశావహుల సంఖ్య పెరగడం సహజమే.అయితే ఈ పోటీ కాస్త ఫైటింగ్ కు దారితీస్తున్నదా..? త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హనుమకొండ కారు పార్టీలో ఏం జరుగుతున్నది.

వరంగల్ బ్యూరో – సింగిడి

పోటాపోటీ ర్యాలీలతో
దద్దరిలిన ఢిల్లీ

'ఇండియా' కూటమి, బీజేపీ పోటాపోటీ ర్యాలీలు

ఢిల్లీలో వేలమంది పోలీసులతో కనీవినీ ఎరుగని భద్రత

ఎన్నికల సంఘంపై ఆరోపణలతో ఢిల్లీలో 'ఇండియా' కూటమి భారీ ర్యాలీ

1984 సిక్కు వ్యతిరేక అల్లర్లను గుర్తుచేస్తూ బీజేపీ నిరసన

సీఈసీ రాజీనామా చేయాలని రాహుల్, ఖర్గే, మమత సహా విపక్ష నేతల డిమాండ్

2

ర్యాలీల నేపథ్యంలో ఢిల్లీలో 10,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు

పండుగ సీజన్‌లో వ్యాపారం దెబ్బతింటుందని వ్యాపారులు ఆందోళన



దేశ రాజధాని ఢిల్లీ రెండు ప్రధాన రాజకీయ శిబిరాల పోటాపోటీ ర్యాలీలతో హోరెత్తింది. ఓటర్ల జాబితాలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ 'ఇండియా' కూటమి ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకోగా, 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర ఘటనను గుర్తుచేస్తూ బీజేపీ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించింది. ఈ రెండు కార్యక్రమాలతో ఢిల్లీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

న్యూఢిల్లీ, నవంబర్ 1 (సింగిడి)

2

ఓట్ల దొంగలను వదిలిపెట్టం

జ్ఞానేశ్ జైలుకెళ్లడం ఖాయం

2024 ఎన్నికలు అక్రమం: రాహుల్ గాంధీ

20 కోట్ల ఓట్లను తొలగించేందుకు కేంద్రం కుట్ర

సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణ

ప్రధాని కావాలనుకుంటే జీవితాంతం మాక్ పార్లమెంటులోనే

దేశానికి ఎప్పటికీ కాలేరు:

రాహుల్ గాంధీపై అమిత్ షా సెటైర్స్

పశువైద్య శాఖలో ఖాళీల జాతర
రైతులకు సేవలు కరువు!

వనపర్తి జిల్లాలో 41 పోస్టులు ఖాళీ..

ఆరు మంది అధికారులు ఇతర జిల్లాల్లో విధులు

జీతం ఇక్కడ.. సేవలు మరోచోట!

పశువైద్య సేవలకు ఆటంకం కలిగిస్తున్న సిబ్బంది కొరత

ఖాళీల భర్తీపై ప్రభుత్వానికి పట్టింపు లేదా..?

రైతుల సమస్యలు పరిష్కరించేదెప్పుడు..?

6





పోటాపోటీ ర్యాలీలతో దద్దరిల్లిన ఢిల్లీ

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి 'చలో ఢిల్లీ, ఓటు బచావో, దేశ్ బచావో' నినాదంతో భారీ ర్యాలీని తలపెట్టింది. సెంట్రల్ ఢిల్లీలోని మింటో రోడ్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు ఈ నిరసన యాత్ర కొనసాగనుంది. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్, రేవంత్ రెడ్డి వంటి ప్రముఖ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ఓటర్ల జాబితా నుంచి 13.2 కోట్ల మంది పేర్లను కుట్రపూరితంగా తొలగించారని, పార్లమెంట్ ఆమోదం లేకుండా ఫారం 6ను మార్చారని, ఈసీఐనెట్ ద్వారా ఓటర్ల జాబితాను తమ నియంత్రణలోకి తీసుకున్నారని 'ఇండియా' కూటమి ఆరోపిస్తోంది. ఈ మేరకు శనివారం ఖర్గే ప్రవేశపెట్టిన తీర్మానంలో సీఈసీపై ఆరు ప్రధాన ఆరోపణలు చేశారు. అయితే, విపక్షాల ఆరోపణలను బీజేపీ 'ఒక నాటకం'గా కొట్టిపారేసింది.

1984 అల్లర్లను గుర్తుచేస్తూ బీజేపీ నిరసన

మరోవైపు, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల వార్షికోత్సవం రోజునే కాంగ్రెస్ ర్యాలీ నిర్వహించడాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆనాటి అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా పశ్చిమ ఢిల్లీలో బీజేపీ ప్రత్యేక మార్చ్ నిర్వహిస్తోంది. హరి నగర్ బస్ డిపో నుంచి తిలక్ నగర్ మెట్రో స్టేషన్ వరకు ఈ ర్యాలీ జరగనుంది. కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, మంజిందర్ సింగ్ సిర్సా, బన్సూరి స్వరాజ్ వంటి నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అల్లర్ల బాధితులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఈ నిరసనలో పాలుపంచుకుంటున్నారు.

భారీ భద్రత.. వ్యాపారుల ఆందోళన

పోటాపోటీ ర్యాలీల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ పోలీస్, సీఏపీఎఫ్, సీఆర్‌పీఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌కు చెందిన సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. ఒక్క రామ్‌లీలా మైదానం చుట్టూనే 4,000 మందిని నియమించారు. 250కి పైగా సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి రోహిత్ రాజ్‌బీర్ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

ఈ ర్యాలీల వల్ల దీపావళి పండుగ సమయంలో వ్యాపారాలు దెబ్బతింటాయని చాందినీ చౌక్, సదర్ బజార్ వంటి ప్రాంతాల వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల రూ.2,000 కోట్లకు పైగా నష్టం వాటిల్లవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, వ్యాపారుల ఆందోళనలను రాహుల్ గాంధీ తోసిపుచ్చారు. "నిరసనకారులు ఢిల్లీలో కొంచెం షాపింగ్ కూడా చేయాలి. దానివల్ల వ్యాపారులకు మేలు జరుగుతుంది. బీజేపీ భయపడి పుకార్లు సృష్టిస్తోంది" అని ఆయన అన్నారు.

20 కోట్ల ఓట్లను తొలగించేందుకు
కేంద్రం కుట్ర

న్యూఢిల్లీ, నవంబర్ 1 (సింగిడి)

ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో జరిగిన ఇండియా కూటమి 'ఓటు బచావో... దేశ్ బచావో' బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని కేంద్రంపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ఇప్పటికే 13.50 కోట్ల ఓట్లు తొలగించారని, మరో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నుంచి కార్యకర్తలు రాకుండా ప్రత్యేక రైళ్లను రద్దు చేసినా వేలాదిగా ఢిల్లీకి తరలివచ్చారని రేవంత్ స్పష్టం చేశారు. రావణుడిని రాముడు ఓడించినట్లుగా, మోదీని గద్దె దించేందుకు కాంగ్రెస్ 'వానర సేన' పోరాడుతుందని పిలుపునిచ్చారు.

ఓట్ల దొంగలను వదిలిపెట్టం

న్యూఢిల్లీ, నవంబర్ 1 (సింగిడి)

'ఓటు చోరీ' ఆరోపణలు, ఓటరు జాబితాల సవరణకు వ్యతిరేకంగా ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో ఇండియా కూటమి భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈవీఎంలు, ఓటర్ల పేర్ల తొలగింపు ద్వారా 2024 ఎన్నికల్లో దొంగతనం జరిగిందని, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను జైలుకు పంపుతామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. రాంలీలా మైదాన్ నేడు ప్రజాస్వామ్య 'హల్దీఘాటీ'గా మారిందని, 2027లో బీజేపీని యూపీ నుంచి సాగనంపుతామని అఖిలేష్ యాదవ్ స్పష్టం చేశారు. మమతా బెనర్జీ, తేజస్వి యాదవ్, రేవంత్ రెడ్డి సహా పలువురు అగ్రనేతలు ప్రసంగించగా, కాంగ్రెస్ ర్యాలీకి పోటీగా 1984 అల్లర్ల అంశంపై బీజేపీ నిరసన ప్రదర్శనలు చేపట్టింది.

ప్రధాని కావాలనుకుంటే జీవితాంతం
మాక్ పార్లమెంటులోనే

న్యూఢిల్లీ, నవంబర్ 1 (సింగిడి)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని టార్గెట్ చేశారు. రాహుల్ గాంధీ రాజకీయ పయనంపై ఆయన వ్యంగ్యాస్త్రాలను సంధించారు. రాహుల్ గాంధీ 'మొహబ్బత్ కీ దుకాణ్' (ప్రేమ దుకాణం) నినాదంపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నాయకుడు ప్రేమకు బదులుగా ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆరోపించారు. అలాగే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలనుకుంటున్నారని, అందుకే ఆయన మాక్ పార్లమెంట్ ద్వారా ఒక కొత్త దారిని ఎంచుకున్నారన్నారు. దేశానికి పీఎం కావాలనే మీ కల మాత్రం ఎప్పటికీ నెరవేరదని అమిత్ షా ఎద్దేవ చేశారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మరోసారి మండిపడ్డారు. అమిత్ షా రాహుల్ గాంధీ నాయకత్వం, రాజకీయ ఆశయాలపై వ్యంగ్యాస్త్రాలను సంధించారు. చండీగఢ్‌లో ఒక సభలో ప్రసంగిస్తూ రాహుల్ గాంధీ 'మొహబ్బత్ కీ దుకాణ్' (ప్రేమ దుకాణం) నినాదంపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నాయకుడు ప్రేమకు బదులుగా ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆరోపించారు. గాంధీ ప్రముఖ రాజకీయ నినాదాలలో ఒకటైన 'మొహబ్బత్ కీ దుకాణ్' నినాదాన్ని కాంగ్రెస్ నాయకత్వంపై దాడిగా మారుస్తూ, "రాహుల్ గారు, మీ ప్రేమ దుకాణంలో మీకు ద్వేషం తప్ప మరేమీ దొరకదు" అని షా అన్నారు.

రాహుల్ గాంధీ చేపట్టిన 'మాక్ పార్లమెంట్'పై అమిత్ షా విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి కాంగ్రెస్ నేత ఒక కొత్త రాజకీయ వ్యూహాన్ని సిద్ధం చేసుకున్నారని ఆయన అన్నారు. "రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారు, అందుకే ఆయన 'మాక్ పార్లమెంట్' ద్వారా ఒక కొత్త దారిని ఎంచుకున్నారు. రాహుల్ గాంధీ, మీరు మీ మాక్ పార్లమెంట్‌లో ప్రధానమంత్రిగా కొనసాగవచ్చు. కానీ, దేశానికి ప్రధానమంత్రి కావాలనే మీ కల మాత్రం ఎప్పటికీ నెరవేరదు" అని అమిత్ షా ఎద్దేవ చేశారు.

అలాగే కాంగ్రెస్ పార్టీకి మరో ఎన్నికల పరాభవం తప్పదని అమిత్ షా జోస్యం చెప్పారు. గత మూడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని, రాబోయే ఎన్నికల్లోనూ అదే పరిస్థితి ఎదురవుతుందని పేర్కొన్నారు. మరోసారి ప్రతిపక్షంలో కూర్చోవడానికి సిద్ధం అవ్వండని అమిత్ షా అన్నారు. అలాగే పండుగ సీజన్‌లో ర్యాలీని నిర్వహించవద్దని కోరుతూ.. ఢిల్లీ వ్యాపారులు కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారని వచ్చిన వార్తల గురించి కూడా హోంమంత్రి ప్రస్తావించారు. పంజాబ్ రాష్ట్రంలో తమ రాజకీయ ఉనికిని విస్తరించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇందులో భాగంగా, తాము కేవలం ఒక చిన్న మిత్రపక్షంగానే ఉండిపోకుండా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజల తీర్పును కోరతామని అమిత్ షా స్పష్టం చేశారు. పంజాబ్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారంలో డ్రగ్స్ సమస్యను అమిత్ షా ప్రధానాంశంగా తీసుకున్నారు. 2029 డిసెంబర్ 31 నాటికి పంజాబ్‌తో పాటు దేశం మొత్తాన్ని డ్రగ్స్

బీఆర్ఎస్‌లో టికెట్ ఫైట్..?

హన్మకొండ 'కారు'లో అంతర్గత అసంతృప్తి

వరంగల్ బ్యూరో – సింగిడి:

రాష్ట్రమంతటా బిఆర్ఎస్ గాలి వీస్తున్న నేపథ్యంలో ఆ పార్టీలో ప్రజా ప్రతినిధుల హోదా కోసం ఆశావహుల సంఖ్య పెరగడం సహజమే.అయితే ఈ పోటీ కాస్త ఫైటింగ్ కు దారితీస్తున్నదా..? త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హనుమకొండ కారు పార్టీలో ఏం జరుగుతున్నది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల వేళ హన్మకొండ బీఆర్ఎస్‌లో అంతర్గత అసంతృప్తి తెరపైకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అభ్యర్థి ఎంపికపై పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్న చర్చకు సమావేశంలో చోటుచేసుకున్న పరిణామాలు మరింత ప్రాధాన్యం కల్పించాయి. పార్టీ కోసం పనిచేసిన నేతలు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న వాదన మరోసారి వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నికల సమయంలో నేతల మధ్య సమన్వయం ఎలా ఉంటుందన్నది చర్చనీయాంశంగా మారింది.

సమావేశంలో వాకౌట్ కలకలం

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేష్ రెడ్డి పేరుపై పార్టీలోని కొందరు సీనియర్లు అసంతృప్తితో ఉన్నారన్న



అభిప్రాయం వినిపిస్తున్నది. మాజీ ఎంపీ వినోద్ కుమార్ సమక్షంలో జరిగిన సమావేశంలో రాకేష్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో రంజిత్ రెడ్డి వర్గానికి చెందిన నేతలు బయటకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. వారి వెంట కొందరు కార్యకర్తలు కూడా సమావేశాన్ని వీడటంతో సభా ప్రాంగణం ఒక్కసారిగా ఖాళీ అయినట్లు సమాచారం. ఈ పరిణామం పార్టీలో విభేదాలున్నాయన్న చర్చకు దారితీసింది. అయితే వాకౌట్‌కు గల కారణాలపై సంబంధిత నేతల అధికారిక వివరణ తెలియాల్సి ఉంది.

ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ

మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీ తమ తమ సన్నాహాలను కొనసాగిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటుండగా.. బీజేపీ తరపున కూడా పలువురు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లో అభ్యర్థి ఎంపిక, నేతల సమన్వయం కీలకంగా మారాయి.

అసంతృప్తిని చల్లార్చేదెవరు?

ఎన్నికల వేళ అంతర్గత విభేదాలు పార్టీ ప్రచారంపై ప్రభావం చూపకుండా నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. అసంతృప్తిగా ఉన్న నేతలతో చర్చలు జరిపి సమన్వయం సాధిస్తుందా? ఉద్యమకారులు, సీనియర్ల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తుందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే సమావేశంలో వాకౌట్ ఘటన, అభ్యర్థి ఎంపికపై అసంతృప్తి వంటి అంశాలపై టిఆర్ఎస్ అధిష్టానం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే రాష్ట్రమంతటా నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బిఆర్ఎస్ లో ఇలాంటి పరిస్థితి ఆ పార్టీకి కొంత ఇబ్బందే అని చెప్పవచ్చు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై భిన్నాభిప్రాయాలు
ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్
సమావేశంలో వాకౌట్‌తో విభేదాల చర్చ
ఎన్నికల వేళ సమన్వయంపై గులాబీ పార్టీలో కలవరం

కరువు లేదట... వరి వేయద్దట

భూగర్భ జలమట్టం కాగితాల మీద స్థిరంగా చూపించడంతో ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో పెద్దపల్లిలోని ఏ ఒక్క మండలానికి చోటు దక్కలేదు. అంటే సాంకేతికంగా ఇది "కరువు రహిత జిల్లా" కానీ, రికార్డుల్లో కనిపించే ఈ సుభిక్షం క్షేత్ర స్థాయిలో నీటి నిర్వహణ లోపం వల్ల తీవ్ర ప్రతికూలంగా మారింది. యాసంగి పంటకు సుమారు వివిధ ఆరుతడి పంటల ద్వారా లక్ష 53 వేల 586 ఎకరాలు మాత్రమే అధికారులు ప్రతిపాదించారు. మిగతా 91 వేల ఎకరాలు బీడు భూమిగా ఉండనుంది.

నీటి పంపిణీ లోపమే శాపం

జిల్లా భౌగోళికంగా గోదావరి బేసిన్ ప్రాజెక్టుల నడిబొడ్డున ఉంది. పక్కనే నది ప్రవహిస్తున్నా, ప్రాజెక్టుల ద్వారా నీటిని సమర్థవంతంగా రిజర్వాయర్లలో నిల్వ చేసి కాలువల చివరి ఆయకట్టు వరకు అందించడంలో స్పష్టమైన ప్రణాళిక కొరవడింది. ప్రాజెక్టుల నుంచి నీటిని ఎత్తిపోసే ప్రక్రియలో సరైన విద్యుత్ ప్రణాళిక, పంపింగ్ షెడ్యూల్ లేకపోవడం వల్ల నీటి లభ్యత గణనీయంగా తగ్గింది. ప్రధాన, పిల్ల కాలువల్లో నీటి ప్రవాహ వేగాన్ని నిర్వహించలేకపోవడం వల్ల ఆయకట్టు రైతులకు సమయానికి సాగునీరు అందడం లేదు. కాలువల ద్వారా ఉపరితల నీరు అందకపోవడంతో రైతులు బావులు,బోర్లపై ఆధారపడాల్సి వస్తోంది. అయితే యాసంగిలో ఉచిత విద్యుత్ సరఫరాలో కోతలు, లో–వోల్టేజ్ సమస్యల వల్ల భూగర్భ జలాలను కూడా పూర్తిస్థాయిలో తోడుకోలేని పరిస్థితి నెలకొని ఉంటుందని అధికారులు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలు 7వేల ఎకరాల నుండి 14 వేలకు పెంచాలని అధికారులు సూచిస్తున్నారు.

యాసంగి సాగుపై ఆంక్షలు

వానకాలంలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి చేసిన భూముల్లో.. ఇప్పుడు యాసంగి సాగు సమయానికి వచ్చేసరికి అధికారుల నుంచి "వరి వేయొద్దు" అని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. "సాగునీరు అందుబాటులో ఉండదు, ఉచిత విద్యుత్ సరఫరా సరిగ్గా ఉండకపోవచ్చు" అనే సాకుతో ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారులు, జిల్లా పాలన అధికారులు సైతం రైతులపై ఒత్తిడి తెస్తున్నారు. రైతాంగం ఆవేదన "మాది కరువు జిల్లా కాదని ప్రభుత్వం చెబుతోంది. కానీ చేను దున్నే సమయానికి నీళ్లు రావు, కరెంటు ఉండదు అని ఆంక్షలు పెడుతున్నారు. జీవనది పక్కనే ప్రవహిస్తున్నా, సాంకేతిక నీటి పంపిణీ వ్యవస్థల నిర్వహణ సరిగ్గా లేక పంటలను ఎండబెట్టుకోవాల్సి రావడం మా దౌర్భాగ్యం." అని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ కాలువల పరిధిలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా నీటిని విడుదల చేయాలి. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో పాటు, బోర్ల ఆధారిత సాగుకు అంతరాయం లేని త్రీ–ఫేజ్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని జిల్లా రైతులు కోరుతున్నారు. ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను సమర్థవంతంగా కేటాయించి, యాసంగి వరి సాగుకు గ్యారెంటీ ఇవ్వాలని, ఇప్పటికైనా కాళేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని ఒడిసిపట్టి త్రాగు సాగునీటికి కొరత లేకుండా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.కాగితాల మీద సుభిక్షంగా కనిపించే పెద్దపల్లి జిల్లాలో, నీటి నిర్వహణ లోపాల వల్ల తలనెత్తిన ఈ "కృత్రిమ దుర్భిక్షాన్ని" పాలకులు, యంత్రాంగం తక్షణమే పరిష్కరించి అన్నదాతకు కొండంత అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఏపీకి మరో తుపాను ముప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 1 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్‌ను మరో తుపాను గండం వెంటాడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది. ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.

నారెడ్కో.. నగరంలో 'రియల్' ప్రాపర్టీషో

మొదటి పేజీ తరువాయి..

13 శాతానికి చేరుతుందని అంచనా ఉందన్నారు. రియల్ ఎస్టేట్‌ను కేవలం వ్యాపారంగా చూడకుండా, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే గృహాల కల్పనతో పాటు ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

నిర్మాణ రంగంపై జీఎస్టీ భారం తగ్గించాలి: శ్రీధర్ రెడ్డి

నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదలతో డెవలపర్లు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాణిజ్య, అద్దె ఆస్తులపై 18 శాతం జీఎస్టీ భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిర్మాణ రంగానికి మరింత వెసులుబాటు కల్పించేలా నిబంధ



నలను కాస్త సరళతరం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొనుగోలుదారులు – డెవలపర్ల మధ్య వారధి

మూడు రోజుల పాటు జరిగిన ప్రాపర్టీ షో కొనుగోలుదారులు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలు, పెట్టుబడిదారుల మధ్య ప్రత్యక్ష అనుసంధానానికి వేదికగా నిలిచింది. ఒకే చోట వివిధ రకాల నివాస, వాణిజ్య



ప్రాజెక్టులను పరిశీలించే అవకాశం కలగడంతో ఈ ప్రదర్శనకు ప్రాధాన్యత లభించింది.31 ఏళ్ల చరిత్ర కలిగిన నారెడ్కో తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖ సంస్థ. 350 మందికి పైగా డెవలపర్లు, ఆరు అనుబంధ సంస్థలతో కలిసి రంగ అభివృద్ధి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో భాగస్వామిగా పనిచేస్తోంది.

ముగిసిన ఏపీ మున్సిపల్ ఎన్నికలు

న్యూఢిల్లీ, నవంబర్ 1 (సింగిడి)

తమకు అందిన ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఏపీ మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. రాష్ట్రంలోని 92 పట్టణ స్థానిక సంస్థలకు (11 నగర పాలక సంస్థలు, 73 మున్సిపాలిటీలు, ఆరు నగర పంచాయతీలు) జరిగిన పోలింగ్ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా అధికారికంగా వెల్లడించారు. నిర్ణీత సమయం ముగిసే సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లకు మాత్రం తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఛాన్స్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 55వ డివిజన్‌లో బ్యాలెట్ పేపర్‌పై గుర్తులు తారుమారు కావడంతో ఓటింగ్ ప్రక్రియ లేట్‌గా ప్రారంభమైందని, దీనిని దృష్టిలో ఉంచుకుని అక్కడ రాత్రి 7.30 గంటల వరకు పోలింగ్ ప్రక్రియకు అనుమతి ఇచ్చినట్లు ఎస్ఈసీ తెలిపింది. మిగిలిన అన్ని ప్రాంతాల్లో పోలింగ్ ముగియడంతో, బ్యాలెట్ బాక్సులను పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియలో శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించామని పునేఠా తెలిపారు. కొన్ని చిన్న చినన ఘటనలు మినహా పోలింగ్ చాలావరకు ప్రశాంతంగానే ముగిసిందన్నారు. ఉదయం 13,500 కెమెరాల ద్వారా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని, ప్రత్యేకించి పల్నాడు, అనంతపురం జిల్లాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని కంప్లెంట్స్ అందాయన్నారు. ఈ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం చేపట్టి, అదే రోజు ఫలితాలను వెల్లడిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా తెలియజేశారు. బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి పోలీసు యంత్రాంగానికి ఇప్పటికే కఠిన ఆదేశాలు జారీ చేశామని ఆయన పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్
బట్టబయలు

ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. దాడుల సమయంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలక మైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

ఇది అచ్చ కాంగ్రెస్ కాదు.. లుచ్చా కాంగ్రెస్

ఆదిలాబాద్, నవంబర్ 1 (సింగిడి)

రైతాంగ సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన 'రైతు గర్జన' సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ విధానాల కారణంగానే రాష్ట్రంలో సుమారు 35 లక్షల ఎకరాల్లో వానాకాలం పంట తీవ్రంగా దెబ్బతిన్నదని ఆయన ఆరోపించారు. స్థానిక నేత భార్గవ్ దేశ్‌పాండేతో కలిసి సభలో పాల్గొన్న కేటీఆర్, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రైతులకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు.

750 టీఎంసీల నీళ్లు వృథా.. మోటార్లు ఎందుకు ఆన్ చేయలేదు?

గోదావరి నదిలో వరద నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కేటీఆర్ మండిపడ్డారు. "నాలుగు నెలల క్రితమే కన్నేపల్లి పంప్‌హౌస్ వద్ద లక్ష క్యూసెక్కుల నీళ్లు ప్రవహిస్తున్నప్పుడు మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లను నింపమని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫలితంగా ఇప్పటి



వరకు దాదాపు 750 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలో కలిసిపోయాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సాగునీరు ఇవ్వమంటే, పంటలపై తమ రక్తం చల్లుకోమని రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని దుయ్యబట్టారు. "ప్రస్తుతం కాళేశ్వరం వద్ద 20 వేల క్యూసెక్కుల నీరు పారుతోంది. తలచుకుంటే ఇప్పుడైనా నీళ్లను లిఫ్ట్ చేయవచ్చు. కానీ రేవంత్ ప్రభుత్వానికి ఆ ఉద్దేశమే లేదు. రైతులకు సాగునీరు ఇస్తే యూరియా సరఫరా చేయాలి, ధాన్యం కొనుగోలు చేయాలి, క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వాలి.. వీటన్నింటి నుంచి తప్పించుకునేందుకే ఎల్‌నినో సాకులు చెబుతూ కరెంట్ లేదు, నీళ్లు లేవంటూ డ్రామాలాడుతున్నారు" అని ఆయన ఎండగట్టారు.

బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటయ్యాయి: కేటీఆర్ సంచలనం

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం సాగుతోందని కేటీ

హరీష్ రావు కి బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 1 (సింగిడి):



మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావుకు పెద్దపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ వద్దకు చేరుకున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు హరీష్ రావును సాదరంగా ఆహ్వానించారు. గోదావరిఖని ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తున్నా ఆయన కాసేపు ఆగి బీఆర్ఎస్ శ్రేణులను కలిసారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

అనంతరం హరీష్ రావు స్థానిక బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అభిమాన నేతను కలిసిన పార్టీ శ్రేణులు ఉత్సాహంతో అభివాదం చేశాయి. ఈ కార్యక్రమంలో పడాల సతీష్ గౌడ్, తానిపర్తి మోహన్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పెద్దమందడికి హరీశ్ రావు

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 1 (సింగిడి)

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని అల్వాల గ్రామంలో వందలాది ఎకరాల్లో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించేందుకు మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు సోమవారం (నవంబర్ 2) పర్యటించనున్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పర్యటన కొనసాగనుంది.ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం 4 గంటలకు జాతీయ రహదారి మీదుగా బుర్రవాగు స్టేజ్‌కు చేరుకోనున్న హరీశ్ రావు అక్కడి నుంచి అల్వాల గ్రామానికి వెళ్లి ఎండిపోయిన వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. పంటలు ఎండిపోవడానికి గల పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకోనున్నారు.అనంతరం అల్వాలలో నిర్వహించనున్న బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పంట నష్టంతో ఆందోళనలో ఉన్న రైతులకు అండగా నిలవడం, వారిలో ఆత్మస్థైర్యం నింపడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యమని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు.రైతుల పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుందని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎండీ ఉమర్

కరీంనగర్, నవంబర్1(సింగిడి)



తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఎండీ ఉమర్, ప్రధాన కార్యదర్శిగా బల్లికొండ తేజస్విని నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.నియామకం అనంతరం జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరి ప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జి అంకం శివరాణితో కలిసి ఉమర్ హైదరాబాద్‌లో కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలికి, పార్టీ నాయకత్వానికి ఉమర్ కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, జిల్లాలో మౌలిక వసతులు, ఫీజుల చెల్లింపు, ఉపకార వేతనాలకు సంబంధించిన సమస్యలపై పోరాడతానని ఉమర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ సంస్థను బలోపేతం చేస్తానన్నారు. ఆయన నియామకంపై విద్యార్థి నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

సామాజిక సేవకు చిన్న జీయర్ స్వామి ప్రాధాన్యం



సిద్ధిపేట రూరల్:

భక్తి మార్గాన్ని, సామాజిక సేవా దృక్పథాన్ని సమన్వయం చేస్తూ శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారని శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు.సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో శ్రీ వైష్ణవ ఆగమ సేవా సమితి ఆధ్వర్యంలో చిన్న జీయర్ స్వామి వారి 70వ సప్తతి తిరునక్షత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి భక్తులకు మంగళాశాసనాలు అందించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్న జీయర్ స్వామి వారు కలలుగంటున్న వసుధైక కుటుంబ సాధనే లక్ష్యంగా శ్రీ వైష్ణవ ఆగమ సేవా సమితి, వికాస తరంగిణి సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.చిన్న జీయర్ స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మహిళలను మాతృమూర్తులుగా భావించి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న చిన్న జీయర్ స్వామి జన్మదిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ ఆగమ సేవా సమితి సభ్యులు రంగాచార్య, రామకృష్ణమాచార్య, యాదగిరి ఆచార్య, కిషోర్ ఆచార్య, శ్రీధరాచార్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీపై బీఆర్ఎస్ వైఖరి స్పష్టం చేయాలి

జమ్మికుంట, నవంబర్ 1 (సింగిడి)



దేశంలో, తెలంగాణలో బీజేపీ చేపడుతున్న ఓటు చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో నిర్వహిస్తున్న నిరసనకు మద్దతు తెలుపుతూ, ఓటు చోరీ అంశంపై బీఆర్ఎస్ వైఖరిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మోలుగూరి సదయ్య ప్రశ్నించారు.ఓటు చోరీపై బీజేపీని, ఎన్నికల సంఘాన్ని బీఆర్ఎస్ ఖండించకపోవడం, తన వైఖరిని స్పష్టం చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు భావించాల్సి వస్తోందని విమర్శించారు.ఢిల్లీలో ఓటు చోరీకి వ్యతిరేకంగా భారీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు సభ నిర్వహించి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. ఎలిగో ప్రభావాన్ని కాంగ్రెస్‌కు ఆపాదిస్తూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరిషరా మారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దొగ్గల భాస్కర్, అన్నం ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన గళం

పెద్దపల్లి ప్రతినిధి/కరీంనగర్/కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 01 (సింగిడి)



దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదాన్‌ను తన గర్జనతో వేడెక్కించారు పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు శ్రీ గడ్డం వంశీకృష్ణ. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నిర్వహించిన భారీ ధర్నాలో ఆయన ముందంజలో నిలిచి, ప్రజా గళాన్ని కేంద్రానికి వినిపించడంలో ప్రధాన భూమిక పోషించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన సీనియర్ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు కీలక ప్రజాప్రతినిధులతో కలిసి ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటూ, తన క్రియాశీలక నాయకత్వ పటిమను చాటుకున్నారు."ఓట్ చోర్ – గద్దీ చోర్" అంటూ ఎంపీ గడ్డం వంశీకృష్ణ నేతృత్వంలో వినిపించిన సమర నినాదాలతో రాంలీలా మైదాన్ దద్దరిల్లింది. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరాటంకంగా పోరాడుతున్న ఆయన, ప్రజాస్వామ్య విలువలను మరియు ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాజీలేని సమరం కొనసాగిస్తామని ధీమాగా ప్రకటించారు. ప్రజా ప్రయోజనాల కోసం ముందంజ వేసే యోధుడిగా, ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచిన ఎంపీ వంశీకృష్ణ చొరవను సర్వత్రా నాయకులు, ప్రజలు పొగుడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు సంరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన 'ఓట్ బచావో – దేశ్ బచావో, చలో ఢిల్లీ' కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, వివిధ సంస్థాగత పదవుల్లో ఉన్న నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రభావితమవుతున్నాయంటూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని, దాని పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో

రామ్‌లీలా మైదానంలో నిరసన సభకు నేతలు



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఓటు మన హక్కు.. ప్రజాస్వామ్య పరిరక్షణ మన బాధ్యత

ఓటు బచావో ర్యాలీలో కోమటిరెడ్డి

ఏఐసీసీ పిలుపు మేరకు ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓటు కాపాడుదాం. దేశాన్ని రక్షిద్దాం' ర్యాలీ, బహిరంగ సభలో నూడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 1 (సింగిడి)



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని విద్యానగర్ కాలనీ వాసులు కొనియాడారు.వనపర్తి పట్టణంలోని 9వ వార్డు విద్యానగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య, మురుగు కాలువలు, పారిశుద్ధ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ భాస్కర్‌తో ఫోన్‌లో మాట్లాడి మిషన్ భగీరథ ద్వారా కాలనీకి మంచినీటి సరఫరా అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మున్సిపల్ అధికారులతో మాట్లాడి కాలనీలో అవసరమైన చోట సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులను వెంటనే చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు గతంలో తమ కాలనీలో వీధి రోడ్డు సమస్య పరిష్కారానికి నిరంజన్ రెడ్డి కృషి చేసిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే నాయకులు ఉండటం తమ అదృష్టమని ప్రశంసించారు.-పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలిఅనంతరం కాలనీ వాసులతో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, భేదాడి అనిత కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, కాలనీ పెద్దలు వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, చెవ్వా వెంకటేశ్వర్లు, చిన్నారెడ్డి, మునీరు, రాములు, వెంకటేశ్వర్లు శెట్టి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

'చాగంటి' ప్రవచనానికి పకడ్బందీ ఏర్పాట్లు

జమ్మికుంట, నవంబర్ 1 (సింగిడి)

జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి ఆవరణలో సోమవారం నిర్వహించనున్న బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆదివారం కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.అన్నపూర్ణ సేవా సమితి సభ్యులతో కలిసి భద్రతా ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలను పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవా లని సూ చించారు. పాస్‌లు అవసరం లేదు.. అందరికీ సమాన అవకాశంఈ ప్రవచన కార్యక్రమానికి ఎలాంటి పాస్‌లు అవసరం లేదని, భక్తులందరికీ సమాన అవకాశం కల్పిస్తామని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు. ప్రత్యేక పాస్‌లు, ప్రాధాన్యతలు ఉండవని స్పష్టం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

'ఎల్‌నినో'పై కౌశిక్ రెడ్డి విమర్శలు హాస్యాస్పదం

జమ్మికుంట, నవంబర్ 1 (సింగిడి)

దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డారు.ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని, ఈ పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని ఎలా కాపాడాలనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాల్సిన ఎమ్మెల్యే, ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కరోనా మహమ్మారి కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది, రాష్ట్రంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని ప్రణవ్ బాబు గుర్తుచేశారు. అప్పటి పరిస్థితులకు బీఆర్ఎస్‌ను బాధ్యురాలిగా పేర్కొంటే, ప్రస్తుత కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యురాలిగా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం మెప్పు కోసమే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంపై అనవసర నిందలు వేయడం మానుకోవాలని సూచించారు.

భక్తి మార్గంలో నడిస్తే.. ధర్మమే మనల్ని రక్షిస్తుంది!

- **భగవంతుడు సర్వాంతర్యామి..**
- **నిస్వార్థంగా కోరుకున్న కోరికలను నెరవేరుస్తాడు**
- **ధన్వాడ, మంథనిలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ప్రవచనం**
- **స్వామివారి రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న మంథని.. భక్తజన సందోహం..?**





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/కాటారం, నవంబర్ 1 (సింగిడి):

భగవంతుడు సర్వాంతర్యామి.. ఆయనకు అనేక రూపాలు, కోటానుకోట్ల పేర్లు ఉన్నాయని, భక్తులు ఏ రూపంలో స్మరించినా వారి చెంతకు చేరి కరుణిస్తాడని అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అయితే భగవంతుడిని కోరుకునే కోరికలు నిస్వార్థమైనవి, సహేతుకమైనవి కావాలని హితవు పలికారు. భక్తి మార్గంలో పయనిస్తూ ధర్మాన్ని ఆచరిస్తే అదే మనిషిని కష్టాల నుంచి రక్షిస్తుందని ఉద్బోధించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంతో పాటు మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో స్వామీజీ పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి దివ్య ప్రవచనం చేశారు. మానవసేవే మాధవసేవగా భావించాలని, అహింసా మార్గంలో నడుస్తూ భగవంతునిపై అచంచలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.నైవేద్యాన్ని సూక్ష్మరూపంలో స్వీకరించే భగవంతుడుభగవంతుడు ఎక్కడో లేదని, ప్రతి మనిషి హృదయంలోనే కొలువై ఉంటాడని స్వామీజీ పేర్కొన్నారు. భక్తితో సమర్పించే పూలు, పండ్లు, నైవేద్యాలను భగవంతుడు సూక్ష్మరూపంలో స్వీకరిస్తాడని వివరించారు. భగవంతుడికి జయం అవసరం లేదని, ఆయనను విశ్వసించే భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తాడని అన్నారు. దేవుడిని కుటుంబ సభ్యుడిగా భావించి మనస్ఫూర్తిగా ఆరాధించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా భగవంతుడిపై నమ్మకాన్ని కోల్పోకుండా ధర్మబద్ధంగా జీవించాలని హితవు పలికారు. శ్రీవారికి సమర్పించే నైవేద్యాన్ని అర్చకులే తింటున్నారనే అనుమానం ఓ కలెక్టర్‌కు కలిగిందని, ఆ అనుమానాన్ని నివృత్తి చేసేందుకు ప్రధాన అర్చకులు ఆయన సమక్షంలోనే తెరలేకుండా నైవేద్య సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. అనంతరం నైవేద్యంలో కనిపించిన మార్పును గమనించిన కలెక్టర్ భగవంతుడి మహిమను గుర్తించి అర్చకులను అభినందించారని చెప్పారు. భగవంతుడి లీలలు అపారమని ఈ ఉదంతం ద్వారా భక్తులకు వివరించారు. ధన్వాడలో మహాపూర్ణాహుతి.. భక్తులకు దివ్య ఆశీస్సులు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ధన్వాదకు చేరుకున్న స్వామీజీకి మంత్రి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో లోక కల్యాణార్థం నిర్వహించిన మహాపూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనమిచ్చి ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు.స్వామివారి రాకతో పులకించిన మంథని గడ్డధన్వాడలో కార్యక్రమం ముగిసిన అనంతరం స్వామీజీ రోడ్డు మార్గంలో మంథనికి చేరుకున్నారు. శివకిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామీజీ దర్శనం కోసం భక్తులు బారులు తీరగా, ఆయన ఆశీస్సులు అందుకోవడంతో మంథని ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

రెండుమూడేళ్ల నిరీక్షణ ఫలించింది

స్వామీజీ మంథని, ధన్వాద ప్రాంతాలకు విచ్చేయడంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భావోద్వేగంగా స్పందించారు. స్వామివారి దర్శన భాగ్యం కలగడం ఎంతో గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. గత రెండు మూడేళ్లుగా తన తల్లి జయశ్రీ, సతీమణి, కుటుంబ సభ్యులు స్వామీజీ ఈ ప్రాంతానికి విచ్చేసి ప్రజలకు ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఇంతకాలం ఎదురుచూసిన నిరీక్షణకు నేడు ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ధన్వాడలో దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని ఏర్పాటు చేసిన అనంతరం స్వామీజీ స్వయంగా విచ్చేసి మహాపూర్ణాహుతిలో పాల్గొనడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. స్వామివారి పాదాలకు నమస్కరించి మంథని ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కష్టాలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లాలిస్వామివారి దివ్య ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు ముఖ్యంగా మంథని, ధన్వాద ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు తొలగిపోయి అందరూ ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతులు, మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ నియోజకవర్గ పోలీసు ఉన్నతాధికారులు, స్థానిక ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. స్వామీజీకి అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు.

ఎడిటోరియల్

Editorial



నేడు త్రిపురనేని గోపీచంద్ వర్ధంతి

హేతువాద హృదయవేత్త
త్రిపురనేని గోపీచంద్

త్రిపురనేని గోపీచంద్ --- తెలుగు సాహిత్యంలో విప్లవాత్మక ఆలోచనలతో, హేతువాద తాత్విక దృష్టితో, మానవ మనోవైజ్ఞానికతను సాహిత్య రూపంలో మలచిన మహత్తర రచయిత. 1910 సెప్టెంబర్ 8న కృష్ణా జిల్లాలోని అంగలూరులో జన్మించిన గోపీచంద్ తండ్రి త్రిపురనేని రామస్వామి ప్రసిద్ధ హేతువాది, సమాజ సంస్కర్త. ఆ తాత్విక వాతావరణం గోపీచంద్ బాల్యంలోనే ఆలోచనలకు కొత్త దిశ ఇచ్చింది. అతనిలో తర్కం, మానవత, సత్యాన్వేషణ ప్రధాన విలువలుగా రూపుదిద్దుకున్నాయి. సంప్రదాయాల అంధానుసరణ, కపట నైతికతలపై తిరుగుబాటు స్వరంగా ఆయన రచనలు నిలిచాయి.



గోపీచంద్ జీవితమంతా ఒక ఆలోచనా యాత్ర. అతని రచనలు బాహ్య జీవితానికి ప్రతిబింబం కాక, అంతర్ముఖ మానవుడి మానసిక సంఘర్షణలకు ప్రతీకలు. మానవుడు తన ఆత్మలోని నిజానిజాలను ఎదుర్కోవడానికి, తన అంతరాంతరాల సత్యాన్ని తెలుసుకోవడానికి చేసే ప్రయాణం ఆయన సాహిత్య దృష్టిలో ప్రధానాంశం. ఈ తాత్విక భావజాలం ఆయన ప్రతీ రచనలోనూ స్పష్టంగా ప్రతిఫలించింది.

గోపీచంద్ రచనల్లో అసమర్థుని జీవయాత్ర తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయి. మానవ మనస్సులోని ఆవిర్భావాలు, నిరాశలు, అంతర్మధనాలు, విరుద్ధ భావజాలాలు ఇందులో సున్నితంగా చిత్రితమయ్యాయి. ఈ నవల తెలుగు సాహిత్యంలో మనోవైజ్ఞానిక వాస్తవికతకు దారితీసిన మొదటి ప్రయత్నమని పండితులు పేర్కొంటారు. అదేవిధంగా అసమర్థుని జీవయాత్ర, గడియపడని తలుపులు, చీకటి గదులు, పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా, ప్రేమోపహతులు, పరివర్తన, యమపాశం శిధిలాలయం, జీవితం వంటి రచనలు ఆయన సాహిత్య లోకంలో అజరామర కీర్తిని అందించాయి. ఈ రచనలన్నింటిలోనూ ఆయన వ్యక్తి–సమాజ సంబంధాలను, మానసిక వాస్తవాలను, నైతిక సంక్షోభాలను గంభీరంగా విశ్లేషించారు.

హేతువాదం, మానవత, ఆత్మవిమర్శ --- ఇవే ఆయన ఆలోచనల మూలం. మతం కంటే మానవతను, సంప్రదాయం కంటే తర్కాన్ని, భక్తి కంటే బుద్ధిని ఆయన మిన్నగా చూశాడు. మానవ జీవితంలోని బాధలను తాత్విక దృష్టితో పరిశీలిస్తూ పరిష్కారం చూపే ప్రయత్నం చేశాడు. ఆయన పాత్రలు నిజ జీవితానికే ప్రతిరూపాలు --- జీవన యుద్ధంలో నలిగే మనిషి బాధను, ఆత్మ విమర్శలో తడబడే మనసును ప్రతిబింబిస్తాయి.

గోపీచంద్ సినిమారంగంలో కూడా తన ప్రతిభను ప్రదర్శించాడు. 1940--50 దశకాల్లో రైతు బిడ్డ, గృహప్రవేశం, లక్ష్మమ్మ, బంగారు పాప, పేరంటాలు, ప్రియురాలు, ధర్మదేవత, చదువుకున్న అమ్మాయిలు వంటి చిత్రాలకు కథా రచయితగా, మాటల రచయితగా, దర్శకుడిగా సేవలందించాడు. ఆయన చిత్రాల్లోనూ సాహిత్యంలోని మానవీయ విలువలే ప్రధానంగా ప్రతిబింబించాయి. సామాజిక న్యాయం, స్త్రీ పురుష సమానత్వం, మానవ దౌర్బాగ్యాల విశ్లేషణ వంటి అంశాలు ఆయన సినిమా దృక్పథంలోనూ కనిపిస్తాయి. బంగారు పాప వంటి చిత్రాలకు ఆయన మానవీయ దృష్టి, నైతిక విలువల బలమైన వ్యాఖ్యానంగా నిలిచింది.

తన చివరి రోజులలో అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో పోరాడుతూ కూడా రచనకు విరామం ఇవ్వని గోపీచంద్ 1962 నవంబర్ 2న కన్నుమూశాడు. ఆయన మరణం తెలుగు సాహిత్య ప్రపంచానికి లోతైన నష్టం. కానీ ఆయన ఆలోచనలు, రచనలు, హేతువాద స్వరం నేటికీ తెలుగు పాఠకులను ఆలోచింపజేస్తూనే ఉన్నాయి. పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా వంటి రచనలకు సాహిత్య అకాడెమీ బహుమతి రావడం ఆయన ప్రతిభకు, ఆలోచనల లోతుకు గుర్తింపు.

త్రిపురనేని గోపీచంద్ ఒక నవలాకారుడు మాత్రమే కాదు---అతను ఒక చింతకుడు, విమర్శకుడు, మనోవైజ్ఞానికుడు, తాత్వికుడు. ఆయన రచనలలో ఉన్న ప్రశ్నలు కాలానుగుణంగా మనసును కదిలిస్తాయి. మానవుడు తన ఆత్మలోని అసలైన సత్యాన్ని ఎదుర్కోవాలని, అబద్ధాల పొరలను తొలగించాలని ఆయన ఆలోచనలు పాఠకుడిని ప్రేరేపిస్తాయి. గోపీచంద్ సాహిత్యం మనస్సును మేల్కొల్పే దీప్తి. ఆయన మాటల్లోనే చెప్పాలంటే -- "జీవితం అంటే తర్కం కాదు, కానీ తర్కం లేకపోతే జీవితం లేదు."

తెలుగు సాహిత్యంలో తాత్వికత, హేతువాదం, మనోవైజ్ఞానిక దృష్టిని సమన్వయించిన అరుదైన రచయితగా త్రిపురనేని గోపీచంద్ శాశ్వత స్థానాన్ని సంపాదించాడు. ఆయన ఆలోచనలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తాయి. జీవితాన్ని ఆలోచనగా, ఆలోచనను జీవనంగా మలచిన మహానుభావుడు త్రిపురనేని గోపీచంద్ సాహిత్య చరిత్రలో నిత్య జ్వాలగా నిలిచాడు.

– రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...
9440595494

తెలుగువారికి బృహత్సంహితలు...
పానుగంటి సాక్షి వ్యాసాలు
నేడు ఆంధ్రా షేక్స్పియర్ జయంతి

పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటకకర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి.



పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహా రావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915-16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్ధభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశుల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాధునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాధుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో ఈయన అక్టోబరు 7న, 1940లో మరణించాడు.

– రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ ...
9440595494

మారిషస్‌లో తెలుగు ప్రజల ప్రవాసం

నవంబర్ 2...మారిషస్‌లో భారతీయుల రాక దినోత్సవం



మారిషస్ ద్వీపంలో భారతీయ కార్మికుల రాకను గుర్తు చేసు కోవడానికి మారిషస్ నవంబర్ నెల 2వ రోజును భారతీయ రాక దినోత్సవంగా జరుపుకుంటుంది.

1834లో ప్రైవేట్ ఇంపోర్టేషన్ స్కీమ్ క్రింద భారతీయులు మారిషస్ కు జీవనోపాధి కోసం వలసకార్మికులుగా వెళ్లడం ప్రారంభించారు. అదే సంవత్సరం ఆగస్టు నెలలో బొంబాయి నుండి సారాలో 39 మంది ఉచిత కూలీలతో కూడిన బ్యాచ్ కాలనీకి చేరుకుంది. ఈ కార్మికులు నవంబర్ 2, 1834 ఆదివారం నాడు కాలనీకి చేరుకున్నారు. వారి ల్యాండింగ్ కు నవంబర్ 3 సోమవారం నాడు అనుమతి లభించింది. మరుసటి రోజు వారు మారిషస్ గడ్డపై అడుగు పెట్టారు. అక్కడ వారు 'ఆంటోయినెట్' షుగర్ ఎస్టేట్లో పనికి వెళ్లారు. వీరికి నెలవారీ జీతం ఐదు రూపాయలు కాగా ఆరు నెలల జీతం అడ్వాన్స్ పొందారు.
1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో – మారిషియన్లు అని పిలుస్తారు. భారతీయ ఆగమన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మారిషస్ పోస్ట్ 1978లో 1.50 మారిషస్ రూపాయల విలువ కలిగిన స్టాంపును విడుదల చేసింది.

ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్ పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలు గా కలిగి ఉంది. 1630 – 1710 డచ్ కాలనీగా 1715 – 1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది.
రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 – 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో కోరంగి పికెట్ అనబడే 231 టన్నుల బరువు నాలుగైదు తెర చాపలు గల బార్క్ అనే మాదిరి ఓడ రెండు సార్లు ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మందిని మారిషస్ దీవికి చేర్చింది.
1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతు న్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి.
మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగు భాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవ తరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తూం డటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం.

మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు.
ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్య లో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వ భాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్పు కోపడంతో పాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం.
మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్య పఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు.

మారిషస్ దీవిలో తెలుగు భాషోన్నతికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు"
పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబం ధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవుదినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ఘనంగా దర్గా షరీఫ్ ఉర్స్ ఉత్సవాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, (సింగిడి): కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం 128వ చింతల్ డివిజన్ దర్గా షరీఫ్‌లో హజ్రత్ జిందా షాహ్ మదార్ (రహ్మతుల్లా అలైహి) ఉర్స్-ఏ-షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడు కలకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతి థిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముందుగా ఉర్సు శుభాకాంక్షలు తెలియపరుస్తూ అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావం, మతసామరస్యంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ నిర్వాహ కులు రషీద్, ఖదీర్, రియాజ్, బాబు మియా, షాకీర్, మోతే శ్రీనివాస్ యాదవ్, రమేష్ మంజూల్కర్, అర్వ వెంకట్,శంకర్ గౌడ్, నవాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ప్రతిపౌరుడు రక్తదానం చేయడం ప్రాథమిక బాధ్యత

రక్తదానం చేయండి.. ప్రాణాలు నిలపండి
జవహర్ నగర్ డివిజన్ ఏసిపి చక్రపాణి



జవహర్ నగర్, (సింగిడి): సమాజం లోని ప్రతి పౌరుడు రక్త దానం చేయడం పౌరుల ప్రాథమిక బాధ్యతని, రక్తదానం చేయండి ప్రాణాలు నిలపండని.. జవ హర్ నగర్ డివిజన్ ఏసిపి చక్రపాణి పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ రోజ్ గార్డెన్(ఫ్లవర్) ఫంక్షన్ హాల్ లో పోలీసు అమరవీరుల దినోత్సవం ముగిసిన సందర్భంగా శని వారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్, కీసర పోలీస్ స్టేషన్ శామీర్పేట పోలీస్ స్టేషన్ల పరిధిలోని సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్మిన్ ఎస్ఐలు, సిబ్బంది రెడ్ క్రాస్ సొసైటీ ఇన్చార్జి రామకృష్ణ, యువత రక్తదాన శిబిరానికి హాజరై అధిక సంఖ్యలో 75 యూనిట్ల వరకు రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఏసిపి చక్రపాణి మాట్లా డుతూ మానవుని ప్రాణాలు విలువైన వని విలువైన ప్రాణాలను రక్షించే బాధ్య త ప్రతి పౌరునికి ఉందని తెలిపారు. రక్తదానం చేసి ప్రజల ప్రాణాలను రక్షిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదు లు, కీసర ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, షామీ ర్పేట ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి, పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్మిన్ ఎస్ఐలు, సిబ్బంది రెడ్ క్రాస్ సొసైటీ ఇన్చార్జి రామకృష్ణ, యువత రక్తదాన శిబిరానికి హాజరై అధిక సంఖ్యలో 75 యూనిట్ల వరకు రక్తాన్ని దానం చేశారు.

దాదాపు 100 కార్లలో ఢిల్లీకి పయనం

మహారాష్ట్ర మాజీ మంత్రి విజయ్‌భావు వడెట్టివార్‌తో కాంగ్రెస్ నాయకుల భేటీ



మల్కాజిగిరి, (సింగిడి)చలో ఢిల్లీ'లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓటు బచావో-దేశ్ బచావో' కార్యక్రమానికి మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ల సమక్షంలో దాదాపు 100 కార్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో మహారాష్ట్రలో మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, మహారాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్యే విజయ్‌భావు వడెట్టివార్‌ను నాగపూర్ లో శనివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంపై చర్చించారు. ఓటర్ల జాబితా నుంచి ఎలాంటి సరైన కారణాలు లేకుండా ఓటర్ల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగిస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, దేశ రాజ్యాంగ విలువలను, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో నిర్వహి స్తున్న 'ఓటు బచావో-దేశ్ బచావో' కార్యక్రమంలో భాగస్వాము లయ్యేందుకు తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి పయనమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రభాకర్ గౌడ్, మెదక్ డీసీసీ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, గుండా నిరంజన్, మాజీ కార్పొరేటర్ ఏ కే మురిగేష్, పోతుల వినోద్యాదవ్, పిట్ల నాగరాజు, వెంకటేష్, మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

పులుమామిడి ప్రభుత్వ పాఠశాలలో
విద్యార్థులకు ఉచిత ఐడీ కార్డుల పంపిణీ



వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి) జిల్లా పరిధిలోని నవాబు పేట మండలం పులుమామిడి గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా దాతలు ముందుకు వస్తున్న తరుణంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల కు ఉచితంగా గుర్తింపు (ఐడీ) కార్డులను పంపిణీ చేశారు. యూనివ ర్సల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిం ది.యూనివర్స ల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కరుణాకర్ తన మాతృమూర్తి చేతుల మీదుగా విద్యా ర్థులకు ఈ ఐడీ కార్డులను అందజేశారు. నిస్వార్థ భావం తో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానికులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యసభ్యసించే ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో పాటు, వారిలో క్రమశిక్షణను పెంపొందించేందుకు ఈ ఐడీ కార్డులు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా కొనియాడారు. విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి దాత కరుణాకర్ అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసించారు. పాఠ శాల ప్రధానోపాధ్యా యులు వెంకటేశం మాట్లాడుతూ ఇలాంటి సామాజిక దృక్పథం కలిగిన దాతలు ముం దుకు రావడం ప్రభుత్వ బడుల బలోపేతానికి నిదర్శ నం. ఈ గుర్తింపు కార్డులు విద్యార్థులలో బాధ్యతా యుత భావాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. కార్య క్రమం లో పాఠశాల ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. దాతల సేవలను అభినం దిస్తూ పాఠశాల యాజ మాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బాధితుడికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మానవత సహాయం



వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి)వికారాబాద్ మండలంలోని అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన రతన్ పాల్కే సురేష్ కుమారు డు శివనాగరాజు వైద్య చికిత్స ఖర్చుల కోసం తెలంగాణ శాసన సభాపతి, వికారాబాద్ శాసన సభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ లక్ష రూపాయల ఎల్ వో సీ ని మంజూరు చేయించారు. శనివారం బాధిత కుటుంబ సభ్యునికి మంజూరీ పత్రాన్ని అందజేశారు. శివనాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసిన వెంటనే స్పీకర్ ప్రసాద్ కుమార్ చలించిపోయినా ఆయన బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకొని, మానవ తా దృక్పథంతో వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి ఎల్ వో సీ మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకొని చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ సురేష్, సావిత్రి దంపతుల కుమారుడు శివనాగరాజు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని హామీ ఇచ్చా రు. సురేష్ కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండ గా ఉంటుందని స్పీకర్ ప్రసాద్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శివనాగరాజు కుటుం బ సభ్యుల కృతజ్ఞతలు తెలిపారు.

రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీగా వేణుకుమార్ నియామకం

ఘన సన్మానం



రాజేంద్రనగర్, (సింగిడి) రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జనరల్ క్రెటరీగా నెక్నాంపూర్ డివిజన్‌కు చెందిన వేణుకుమార్ ను మితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనను ఘనంగా సన్మానించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ భినందన కార్యక్రమంలో నెక్నాంపూర్ డివిజన్ ప్రెసిడెంట్ విజ్జేశ్ తివారి ముఖ్య అతిథిగా పాల్గొని వేణుకుమార్‌ను శాలువా కప్పి, సత్కరించారు. పార్టీ కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషికి ఈ పదవి తగిన గుర్తింపు అని నాయకులు కొనియాడారు. జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి వేణుకుమార్ మరింత ఉత్సాహంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బట్ట సత్యనారాయణ , సదానంద్ రాచమల్ల, పాకనాటి సత్యనారాయణ , సచిన్ సింగ్, బాలకృష్ణ దొడ్డి, రాము, దిలీప్ కక్కడ్, కటకం రాజు గ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించండి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
పటాన్చెరులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు కావడం సంతోషకరం
ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు, (సింగిడి)పటాన్చెరు ప్రాంత ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పటాన్చె రు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యా న్ని అందించాలన్న లక్ష్యంతో మరిన్ని ఆధునిక వైద్య సదుపా యాలు అందుబాటులోకి రావాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం పటాన్చెరులో నూతనం గా ఏర్పాటు చేసిన ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై.. ఆసుపత్రిని ప్రారంభించి, అందు బాటులోకి తీసుకువచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు పారిశ్రా మికంగా, జనాభా పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య అవసరాలకు అను గుణంగా కార్పొరేట్ స్థాయి ఆసుప త్రులు ఏర్పాటు కావడం శుభపరి ణామమన్నారు. వైద్య సేవలు కేవలం ఆర్థిక స్తోమత కలిగిన వారికే పరిమితం కాకుండా పేదల కు కూడా అందుబాటులో ఉండాల ని సూచించారు. ఆసుపత్రి యాజ మాన్యం నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేదలకు అందుబాటు ధర ల్లో వైద్యం అందించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ వెంకట్ ఆలపాటి, మాజీ కార్పొరేట ర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ మున్సి పల్ చైర్మన్ పాండురంగారెడ్డి, పృథ్వీరాజ్, మాజీ ప్రజా ప్రతినిధు లు, సీనియర్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో పేదవాళ్లకు భూములు పంచిన ఘనత ఇందిరాగాంధీ

దేశ ప్రజల భద్రత కోసం క్లిష్ట పరిస్థితుల్లో తీసుకున్న నిర్ణయం వల్ల ఆమె తూటాలకు బలయ్యారు
భూపంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారు
ఓడీఎఫ్, బీడీఎల్, ఇక్రిశాట్ లాంటి గొప్ప సంస్థలను ఏర్పాటు చేసి సంగారెడ్డి జిల్లా అభివృద్ధి కి బాటలు వేశారు
ఇందిరా గాంధీ బాటలోనే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నడుస్తున్నారు
సంగారెడ్డి లో ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో జగ్గారెడ్డి





సంగారెడ్డి బ్యూరో , (సింగిడి)ఇందిరాగాం ధీ హయాంలో పేదలకు పంపిణీ చేసిన భూములే నేటికీ అనేక కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్నాయని జగ్గారెడ్డి అన్నారు. ఆ భూములను సాగుచేసుకుంటూ పేద లు జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద ఆమెకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు భూములు అందించి, వారికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఇందిరాగాంధీది చారిత్రక పాత్ర అని కొనియాడారు. భూమిని పేద కుటుంబాల బతుకుదెరువుకు ఆధారంగా మార్చిన ఆమె కృషి మరువలేనిదన్నారు. బ్యాంకుల జాతీయాకరణతో సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేశారని గుర్తుచేశారు. మెదక్ ఎంపీగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీకి సంగారెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉంద న్నారు. సంగారెడ్డిలో ఆమె పాల్గొన్న రెండు సభలను గుర్తు చేశారు. ప్రధాని హోదాలో జిల్లా పరిషత్ సమావేశంలోనూ పాల్గొన్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఓడీఎఫ్‌తోపాటు బీడీఎల్ పరిశ్రమల ఏర్పాటుకు ఆమె చేసిన కృషిని ప్రస్తావించారు. దేశ భద్రత కోసం క్లిష్టమైన నిర్ణయాలు తీసుకున్న ఇందిరాగాంధీ 1984లో తూటాలకు బల య్యారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ పాలన దేశ పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి పునాదులు వేసిందని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ, తన నానమ్మ ఇందిరాగాంధీ ఆశయాల బాటలో ప్రజల కోసం పని చేస్తున్నారని జగ్గారెడ్డి అన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను
అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, (సింగిడి) కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహించిన ఎంఎల్సీ ఎన్నికల ఓటరు నమోదు సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంఎల్సీ ఎన్నికల ఇంచార్జ్, నల్గొండ మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లు పాల్గొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ, నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అను సరించాల్సిన కార్యాచరణపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచిం చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యత ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్త తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సమన్వయంతో పనిచేస్తూ, పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని, పార్టీ నాయకులు సమష్టిగా కృషి చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, డివిజన్ స్థాయి బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'హాలోవీన్ 2026'





పటాన్చెరు, (సింగిడి): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ వారు శనివారం 'ది ఫర్గాటెన్ ఫెయిర్ - హాలోవీన్ 2026'ను ఎంతో ఉత్సాహంగా, పండుగ వాతావరణం తో నిర్వహించారు. భయానకమైన ఇతివృత్తాలు, సృజనాత్మకమైన వేషధారణలు, ఉత్సాహభరితమైన కార్యకలాపాల ద్వారా హాలోవీన్ యొక్క అసలు స్వరూ పాన్ని ఈ కార్యక్రమం చాటింది. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు, హాలోవీన్ స్ఫూర్తితో కూడిన ఉత్తేజకరమైన దుస్తుల ద్వారా తమ సృజనాత్మకతను ఊహాశక్తిని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, ఒకరితో మరొకరు మమేకమవ్వడానికి, ఉల్లాసభరిత మైన ప్రాంగణ అనుభవాన్ని ఆస్వాదించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పించింది. దీనిని పలువురు విద్యార్థులు అభినందించి, ఇటువంటి ఆసక్తికరమైన, సృజనాత్మక విద్యార్థి కార్యకలాపాలను ప్రోత్సహించినందుకు విశ్వవిద్యాలయ యాజమా న్యానికి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుంది

దేశ విచ్ఛిన్నకర శక్తులు యువతను రెచ్చగొడుతున్నాయి
భూములు అమ్మి రాష్ట్రాన్ని నడుపుతామనడం చేతకాని తనమే
నవంబర్2న మహాపాదయాత్ర చేపడుతాం
కొడంగల్ ప్రెస్ మీట్ లో ఎంపి డికె అరుణ



కొడంగల్,(సింగిడి)రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సం పూర్ణంగా సహకారం అందోస్తోందని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ అన్నారు. శనివారం కొడంగల్,లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తామనడం రేవంత్ రెడ్డి చేతకాని తనంగా పేర్కొన్నారు. ఢిల్లీ కి మూటలు పంపడం ఆపేస్తే రాష్ట్ర అభివృద్ధి కి నిధులు సరిపోతాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, ఓటు చోరీ పేరిట రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, దేశంలో అరా చకాన్ని సృష్టించాలని ప్రయత్నిస్తున్నారనీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొడంగలో రోడ్ల విస్తరణ లో ఇండ్లు కోల్పోయిన వారికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందడం లేదని, బాధితులకు నష్టపరిహారం అంది ంచాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ మాత్రమే అభివృద్ధి చేస్తే సరిపోదని, ఉమ్మడి పాలమూరు ను అభివృద్ధి చేయకపోతే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని విమర్శించారు. పాలమూరు జిల్లా నీటిపారుదల ప్రాజెక్టు పైన సిఎం ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు లు పూర్తి చేసి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జూరాల అప్రోచ్ తీసుకుని ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు పైగా ఆయకట్టు కు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నిధులు

కొడంగల్ అభివృద్ధికి ఏర్పాటు చేసిన కడ కార్యాలయానికి కొండరెడ్డి పల్లి నుంచి నిధులు రావని, కేంద్రం నిధులను కడ కార్యాలయానికి మళ్ళిస్తున్నారని నొక్కిచెప్పారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుండి రెండేళ్ల లో అమృత్ పథకం కింద2. 22 కోట్లు, ఎంపీ నిధుల కింద రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, హైమాస్ట్ లైట్లు పేరిట 1. 45కోట్లు, పిఎం శ్రీ కింద పాఠశాల ల అభివృద్ధి కి రూపాయలు 79. 50 లక్షలు,ఎంఎన్ఆర్ ఈజిఎస్ కింద రూపాయలు 69. 75లక్షలు, విబిజీ రాంజీ పథకం కింద రూపాయలు 30లక్షలు నిధులు అందించినట్లు ఆమె వివరించారు. నవంబర్ 02న హైద రాబాద్ నిజాం కాలేజ్ నుండి మోహింజాహి మార్కెట్ వరకు మహా పాదయాత్ర చేపడుతామని, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తం గా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండురెడ్డి, పగడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, పునంచంద్ లాహోటి, ప్రతాప్ రెడ్డి, బస్వరాజు, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంక్షేమ సంఘాలకు మద్దతు ఎప్పుడూ ఉంటుంది

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్





కుత్బుల్లాపూర్,(సింగిడి)కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం పద్ద 128 - చింతల్ డివిజన్ రంగానగర్, 130 - సుభాష్ నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీ లకు చెందిన నూతన సంక్షేమ సంఘాల కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా నా శుభాకాం క్షలు. కాలనీ అభివృద్ధిలో తమ, పర అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోవాలని నూతన సంక్షేమ సంఘం సభ్యులకు సూచించారు. కాలనీ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం సభ్యులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుం దన్నారు. భాగ్యలక్ష్మి కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జి. అరు ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిబాబు, మాజీ అధ్యక్షులు సాగర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, దేవాలయ మాజీ అధ్యక్షులు యాదగిరి యాదవ్, రంగా నగర్ నూతన అధ్యక్షులు లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి జంప శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాల చెన్నయ్య, నర్సింహులు నల్ల, చీఫ్ అడ్వైసర్ మధు కుమార్ యాదవ్, ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి మహేష్, కోశాధి కారి కృష్ణా రావు లను ఎమ్మెల్యే అభినం దించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బూర్గుల్ పాఠశాలకు అదనపు గది మంజూరు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 01 (సింగిడి)



గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారం అభినందనీయమని బూర్గుల్ గ్రామ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. బూర్గుల్ ప్రభుత్వ పాఠశాలకు రూ.13.50 లక్షల నిధులతో అదనపు గది మంజూరు కావడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో పాఠశాలకు అదనపు గది మంజూరు కావడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సౌమ్య మోహన్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పీఏసీఎస్ ఉత్తునూర్ డైరెక్టర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ అదనపు గది నిర్మాణం పూర్తయితే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని, తరగతి గదుల కొరత తగ్గి విద్యాబోధనకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు గ్రామ ప్రజల తరఫున నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

మానకొండూరు, నవంబర్ 01(సింగిడి)



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, జిల్లా 320-జి ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం అధికారిక పర్యటన సందర్భంగా మానకొండూరులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లయన్ జి.వి. రామకృష్ణ రావు నాయకత్వంలో ఈ కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో విద్యాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో 1,001 పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రిని అందజేశారు. అలాగే మానకొండూరులోని మూడు అంబేద్కర్ కమ్యూనిటీ కేంద్రాలకు ప్రజల్లో సామాజిక అవగాహన పెంపొందించేందుకు రోజువారీ దినపత్రికలను అందించారు.లయన్స్ క్లబ్ ద్వారా విద్యా సహాయం పొందుతున్న ఒక బాలిక ఉన్నత చదువులకు తోడ్పాటుగా ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షులు లయన్ మైదారం శివకాంత్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ బత్తో వినోద్, లయన్ కృష్ణ చైతన్య, ఆర్.సి. ఆర్.ఎస్.పి. రెడ్డి, జెడ్.సి. ముక్కా కృష్ణతో పాటు పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.విద్య, క్రీడలు, సామాజిక చైతన్యం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సేవే లక్ష్యంగా ప్రజలకు అండగా నిలవడమే లయన్స్ క్లబ్ ప్రధాన ఆశయమని నిర్వాహకులు తెలిపారు

చిన్ననాటి పదో తరగతి క్లాస్ మేట్ కు ఘన సన్మానం

మానకొండూర్, నవంబర్01(సింగిడి)



మండల పరిధి లోని రంగపేట గ్రామానికి చెందిన రెవెల్లి రాజలింగం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన చిన్ననాటి పదో తరగతి క్లాస్‌మేట్స్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజాసేవలో భాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని రెవెల్లి రాజలింగంకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు

సామాజిక సేవకు అంతర్జాతీయ గుర్తింపు

వనపర్తి ప్రతినిధి, నవంబరు 1(సింగిడి)



సమాజమే కుటుంబంగా భావిస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గొంది వెంకటరమణకు ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ లో ఆయన అందిస్తున్న అత్యుత్తమ సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఆదర్శ్ నగర్ కాలనీకి చెందిన గొంది వెంకటరమణ ఇక్కడ కూడా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవాపూర్ లో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని కొంపల్లిలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో గొంది వెంకటరమణ ఈ అవార్డును అందుకున్నారు. లయన్స్ క్లబ్ మైక్రో క్యాబినెట్ సభ్యుడిగా జిల్లాలో విశేషమైన సామాజిక సేవలు అందిస్తున్నందుకు నిర్వాహకులు ఆయనను గుర్తించి ఘనంగా సత్కరించారు. గొంది వెంకటరమణకు లభించిన అంతర్జాతీయ పురస్కారం ఆయన సేవలకు దక్కిన సముచిత గుర్తింపు మాత్రమే కాకుండా, మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగించేందుకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గొంది వెంకటరమణకు పలువురు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, ఆయన సేవా ప్రస్థానం మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. గొంది వెంకటరమణ కు ఇంటర్నేషనల్ అవార్డు రావడం పట్ల వనపర్తి డబుల్ బెడ్ రూమ్ ఆదర్శనగర్ కాలనీ వాసులు అభినందనలు తెలుపుతున్నారు,

రజక సంక్షేమానికి పెద్దపీట

సిద్దిపేట ప్రతినిధి, నవంబర్ 01, (సింగిడి):



హుస్నాబాద్ పట్టణ మండల కమిటీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ అధ్యక్షుడిగా పున్న రవీందర్ ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో రజక సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యల పరిష్కారం కోసం రజకులందరూ ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రజకుల అభివృద్ధి, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల సాధన కోసం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నిరంతరం పోరాటం చేస్తోందని, ఈ 4వ రాష్ట్ర మహాసభ రాష్ట్ర, జిల్లాలో ఉన్న రజక ప్రముఖులు, విద్యా వేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ అధికారులు, హాజరు కావాలన్నారు. జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ బీసీ వర్గీకరణ అంశంలో రజకులకు న్యాయమైన వాటా, రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలనే డిమాండ్‌ను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ టౌన్ మండల కమిటీని ఏర్పాటు చేస్తూ, రజక బంధువులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటిత శక్తిగా ముందుకు సాగుదాం రజక కుల బంధువులు, యువత, మహిళలు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం. జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల సత్యస్వామి, జస్వరాజ్ రాములు, శ్రీనివాస్ సర్పంచ్ గండిపల్లి, కో ఆప్షన్ మెంబర్ పొన్న సాది, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి రఘుపతి, అక్కన్నపేట రమేష్, హుస్నాబాద్ రూరల్ ఉపాధ్యక్షులు సంగ శ్రీధర్, కుమార స్వామి, హుస్నాబాద్ పట్టణ రజక నాయకులు పాల్గొన్నారు...

పశువైద్య శాఖలో ఖాళీల జాతర

- రైతులకు సేవలు కరువు!
- వనపర్తి జిల్లాలో 41 పోస్టులు ఖాళీ..
- ఆరు మంది అధికారులు ఇతర జిల్లాల్లో విధులు
- జీతం ఇక్కడ.. సేవలు మరోచోట!
- సేవలకు ఆటంకం
- ఖాళీల భర్తీపై ప్రభుత్వానికి పట్టింపు లేదా..?
- రైతుల సమస్యలు పరిష్కరించేదెప్పుడు..?

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 1 (సింగిడి):



వనపర్తి జిల్లాలో పశువైద్య, పశుసంవర్ధక శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశువైద్య సేవలు అందించాల్సిన శాఖలో ఏకంగా 41 పోస్టులు ఖాళీగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు ఆరుగురు అధికారులు వనపర్తి జిల్లాలో జీతాలు తీసుకుంటూ ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీంతో జిల్లాలో పశువైద్య సేవల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పశువులపై ఆధారపడి జీవించే రైతులు, పాడి రైతులకు సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన కీలక శాఖలో ఇన్ని పోస్టులు ఖాళీగా ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పశువులకు అనారోగ్యం కలిగినా, అత్యవసర వైద్యం అవసరమైనా సరిపడా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోతే రైతులు ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్న ఎదురవుతోంది.ఒకవైపు 41 పోస్టులు ఖాళీగా ఉండగా, మరోవైపు జిల్లాలో జీతాలు పొందుతున్న ఆరుగురు అధికారులు ఇతర జిల్లాల్లో పనిచేస్తుండటం శాఖలో సిబ్బంది కేటాయింపులు, విధుల నిర్వహణపై అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో పనిచేయాల్సిన అధికారులు ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఇందుకు ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

క్షేత్రస్థాయిలో వైద్య సేవలకు అంతరాయం

ప్రభుత్వం పశుసంపద అభివృద్ధి,పాడి పరిశ్రమ ప్రోత్సాహం, రైతుల ఆదాయం పెంపు గురించి ప్రకటనలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పశువైద్య సేవలకు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచకపోవడం అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. ఖాళీల కారణంగా పశువైద్య సేవలు ఏ మేరకు ప్రభావితమవుతున్నాయో ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న 41పోస్టులను భర్తీ చేయడంతో పాటు, ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు అధికారుల వ్యవహారంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. వనపర్తి జిల్లాకు కేటాయించిన సిబ్బంది జిల్లాలోనే సేవలందించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే పశువుల వైద్యం కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి కొనసాగుతూనే ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జిల్లాలో పశువైద్య శాలల్లో, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఖాళీల వివరాలను ప్రభుత్వానికి నివేదించాలని, తక్షణమే అందుకు అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

జిల్లాల్లో ఖాళీలు..

పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీపనగండ్ల, ఏదుల, అమరచింత, రేమద్దుల ప్రాథమిక పశు వైద్యశాలల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొత్తకోటలో పనిచేసే సర్జన్ నలగొండ లో పనిచేస్తూ వనపర్తిలో వేతనం పొందుతున్నారు. తిప్పడంపల్లిలో పని చేస్తున్న సర్జన్ వికారాబాద్ లో, కల్వరాలలో పనిచేస్తున్న సర్జన్ హైదరాబాదులో, అప్పరాలలో పనిచేస్తున్న సర్జన్ సంగారెడ్డిలో పనిచేస్తూ వనపర్తి లో వేతనం పొందుతున్నారు. చిన్నంబావిలో పనిచేస్తున్న సర్జన్ పై చదువు కోసం సెలవులో ఉన్నారు. జిల్లా వెటర్నరీ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయి. కేతేపల్లి రేవెల్లి పశు వైద్య ఉపకేంద్రాల్లో వెటర్నరీ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. శ్రీరంగాపూర్, తూముకుంట పశు వైద్య కేంద్రాల్లో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయి. తిరుమలాపూర్ పశు వైద్య ఉపకేంద్రంలో పశువైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంది. కదిరేపాడు పశువైద్య ఉపకేంద్రంలో పనిచేస్తున్న అధికారి నల్గొండలో పనిచేస్తూ వనపర్తిలో వేతనం పొందుతున్నారు. ఆత్మకూరు, కొత్తకోట, అప్పరాల, వనపర్తి, చిమనగుంటపల్లి, వీపనగండ్ల, కల్వరాల, వెలగొండ, గోపాల్ పేట, నాగపూరు, పానగల్, సూగురు, పెద్దమందడి, గుమ్మడం, ఖిల్లా ఘణపురం వెటర్నరీ ఆసుపత్రుల్లో 15 వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లా వెటర్నరీ ఆసుపత్రిలో టైపిస్టు, డ్రైవర్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయి. మామిడి మాడ, వనపర్తి, వెల్టూరు, రేవల్లి, మీరాశి పల్లి, చిమనగుంటపల్లి, కొత్తకోట, వై శాఖాపూర్, రేమద్దుల, పెద్దగూడెం, కదిరేపాడు పశువైద్య కేంద్రాల్లో ఆఫీస్ సబర్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

పోయిన బంగారం... పోలీసుల చొరవతో పదిలం

మంచిర్యాల, నవంబరు 1 (సింగిడి):



కష్టపడి సంపాదించుకున్న సొమ్ముతో కొనుగోలు చేసిన బంగారు ఆభరణం.. ఎంతో జాగ్రత్తగా దాచుకున్న విలువైన వస్తువులు క్షణకాల అజాగ్రత్తతో చేతులు దాటిపోతే ఆ బాధ వర్ణనాతీతం. ముఖ్యంగా వృద్ధాప్యానికి చేరువలో ఉన్న మహిళకు 20 గ్రాముల బంగారు నక్లెస్‌తో కూడిన పర్సు కనిపించకపోవడం ఆందోళన కలిగించింది. అయితే పోలీసులను ఆశ్రయించడంతో ఆమెకు ఊరట లభించింది. సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా పర్సు ప్రయాణించిన ఆటోను గుర్తించిన సీసీసీ నస్పూర్ పోలీసులు.. అందులోని బంగారు నక్లెస్, మొబైల్ ఫోన్‌తో సహా పర్సును బాధితురాలికి తిరిగి అప్పగించి భరోసా కల్పించారు.నస్పూర్ మండలం మల్లికార్జున నగర్‌కు చెందిన బలసంకుల మంగ (55) అక్టోబరు 29న మంచిర్యాల గౌతమినగర్‌లోని కోదండ రామాలయానికి వెళ్లారు. తిరిగి అదే రోజు రాత్రి సుమారు 8.30 గంటలకు ఆటోలో నస్పూర్ గేటు వద్దకు చేరుకుని ఇంటికి వెళ్లిపోయారు. అయితే ఆటో వెనుక సీటులో ఉంచిన తన పర్సును అక్కడే మరిచిపోయారు. ఇంటికి చేరుకున్న తర్వాత గుర్తుకు రావడంతో వెతికినా ప్రయోజనం లేకపోయింది. ఆ పర్సులో 20 గ్రాముల బంగారు నక్లెస్, కీ ప్యాడ్ మొబైల్ ఫోన్ ఉండటంతో ఆమె ఆందోళనకు గురయ్యారు.మరుసటి రోజు సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించి జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించారు. బాధితురాలి ఆవేదనను పరిగణనలోకి తీసుకున్న స్టేషన్ ఎస్‌హెచ్‌వో డి. తహసీనుద్దీన్ సాంకేతిక సిబ్బంది, క్రైమ్ పార్టీ సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించి మంగ ప్రయాణించిన ఆటోను గుర్తించారు. అనంతరం ఆ ఆటోలోని వెనుక సీటును పరిశీలించగా పర్సు లభ్యమైంది.ఈ క్రమంలో నవంబరు 1న ఉదయం బాధితురాలు బలసంకుల మంగకు పర్సును అందజేశారు. అందులోని 20 గ్రాముల బంగారు నక్లెస్, కీ ప్యాడ్ మొబైల్ ఫోన్ కూడా యథాతథంగా ఉండటంతో ఆమె ఊపిరి పీల్చుకున్నారు. పోగొట్టుకున్న వస్తువులు తిరిగి దక్కేలా కృషి చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పర్సును గుర్తించడంలో కృషి చేసిన క్రైమ్ పార్టీ సిబ్బంది టి. జితేందర్ సింగ్ (ఎస్ఐ-2), పి. వెంకటసాయి (పీసీ)లను మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. రవీందర్ అభినందించారు. ప్రజలు విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా వస్తువు పోగొట్టుకున్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులకు పదవుల్లో చోటేది?

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిర్ణయంపై నేతల అసంతృప్తి
- వలస నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంపై ఆవేదన

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 01 (సింగిడి)

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో సరైన గుర్తింపు ఏదని మాజీ మండల ఉపాధ్యక్షులు, మండల కమిటీ సలహాదారులు మాసుల శివకుమార్ ప్రశ్నించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు గెలుపే లక్ష్యంగా సీనియర్ నాయకులు తమ వ్యక్తిగత ఖర్చులను సైతం భరిస్తూ, నిద్రాహారాలు మాని గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించారని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు కృషి చేశారని తెలిపారు.అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కనపెట్టి, ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన వలస నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష పదవుల నియామకాల్లో పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు అవకాశం కల్పించకుండా ఇతరులకు ప్రాధాన్యత ఇవ్వడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు.ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఓటు వేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని, గెలిచిన తర్వాత ఆయన ప్రజలకు అందుబాటులో ఉండకుండా అమెరికా వెళ్లిపోతారని కొందరు అసత్య ప్రచారాలు చేస్తూ పార్టీ విజయానికి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. అలాంటి వారికి ఇప్పుడు పదవులు కట్టబెట్టడం పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలు, నాయకుల మనోభావాలను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఈ విషయంపై పునరాలోచన చేసి, కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో వెన్నంటి నిలిచిన సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు, పదవులు కల్పించాలని మాసుల శివకుమార్ కోరారు. లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ముఖ్యంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి గౌరవించడం ద్వారానే కేడర్‌లో నూతన ఉత్సాహం నింపగలమని, ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీనియర్ నాయకులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మల్లన్న గుడి అభివృద్ధే ధ్యేయం

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 1 (సింగిడి):



మల్లన్న దేవాలయ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తెలిపారు. జూలపల్లి మండల కేంద్రంలోని పెద్దాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజాప్రతినిధులు, యాదవ సంఘ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇటీవలే నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం కమిటీ సభ్యులను ఆయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రఘువీర్ సింగ్ మాట్లాడుతూ జూ లపల్లి మండలంలోని యాదవ సోదరులతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. మల్లికార్జున స్వామిని తాను ఎంతో నిష్ఠతో నమ్ముతానని, ఆ భక్తిభావంతోనే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దాపూర్ మల్లన్న ఆలయ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు గుర్తుచేశారు. అందులో భాగంగా మండప నిర్మాణం, సీసీ రోడ్లు, ధ్వజస్తంభ స్థాపనతో పాటు రాత్రి వేళల్లో భక్తుల సౌకర్యార్థం ఐమాక్స్ సెంట్రల్ లైటింగ్‌ను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పుడు కూడా యాదవుల కోరిక మేరకు ఆలయం పక్కన మరో నూతన మండపాన్ని నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి హామీ ఇచ్చిన రఘువీర్ సింగ్‌ను యాదవ సంఘ నాయకులు శాలువాతో సత్కరించారు. జూలపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తొగరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జేకే యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు సందెవేని మహేశ్, నాయకులు దాడి పెద్దమల్లయ్య, దాడి చిన్న మల్లయ్య, సందెవేని రాజయ్య, సందెవేని రవి, జెల్ల భూమయ్య, అమ్ముల గంగయ్య, దాడి నరేశ్, అమ్ముల కనకరాజం, లెంకల శ్రీకాంత్, సందెవేని చిన్న మహేశ్, అమ్ముల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

4న వైద్యాధికారులు, వైద్య నిపుణుల పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూ

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 1: (సింగిడి)

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) కింద కామారెడ్డి జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్యాధికారి, వైద్య నిపుణుల పోస్టులను భర్తీ చేసేందుకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. తాత్కాలిక ఒప్పంద ప్రాతిపదికన మొత్తం 9 మంది వైద్య నిపుణులు, ఒక వైద్యాధికారి పోస్టును భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నియామకాల్లో భాగంగా మత్తుమందుల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, మానసిక వైద్య నిపుణులు, వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేయనున్నారు.పోస్టులు, వేతనాల వివరాలు:- మత్తుమందుల వైద్య నిపుణులు – 2 పోస్టులు- వైద్యాధికారి – 1 పోస్టు- స్త్రీ వైద్య నిపుణులు – 3 పోస్టులు- చిన్నపిల్లల వైద్య నిపుణులు – 1 పోస్టు- చిన్నపిల్లల వైద్య నిపుణులు/వైద్యాధికారులు – 2 పోస్టులు- మానసిక వైద్య నిపుణులు – పోస్టు వివరాన్ని అధికారిక నోటిఫికేషన్‌లో పరిశీలించాలి.వైద్యాధికారి పోస్టుకు నెలకు రూ.52,000, వైద్య నిపుణుల పోస్టులకు నెలకు రూ.1,00,000 వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు.నవంబర్ 4న వాక్-ఇన్ ఇంటర్వ్యూ ఈ నెల 4వ తేదీన ఉదయం 10:30 గంటలకు కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, గది నంబర్ 105లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.అభ్యర్థులు సంబంధిత విద్యార్హత ధ్రువపత్రాలు, తెలంగాణ వైద్య మండలి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం, ఇతర అవసరమైన ధ్రువపత్రాల అసలు ప్రతులతో పాటు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని పూర్తిచేసి ఇంటర్వ్యూకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.దరఖాస్తు రుసుము కింద రూ.500ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కామారెడ్డి పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.దరఖాస్తు పత్రం, పూర్తి వివరాల కోసం www.kamareddy.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

ప్రజాసేవలో ఆకుల ప్రభాకర్ సేవలు మరువలేనివి

కరీంనగర్, నవంబర్1(సింగిడి)



వైద్య విధాన పరిషత్‌లో ముఖ్య ఫార్మసీ అధికారిగా సేవలందించి పదవీ విరమణ పొందిన ఆకుల ప్రభాకర్ సేవలు అభినంద నీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో నిర్వహించిన ఆకుల ప్రభాక



'పియోక్సాజోన్' పురుగుమందును విడుదల చేసిన పై ఇండస్ట్రీస్

హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 1 (సింగిడి) :
భారతదేశంలోనే తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'పియోక్సాజోన్' పురుగుమందును పై ఇండస్ట్రీస్ మార్కెట్లోకి విడుదల చేసింది. వరి, మొక్కజొన్న, శనగ పంటల్లో కాండం తొలిచే పురుగు, ఫాల్ ఆర్మీవార్మ్, కాయ తొలిచే పురుగుల నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని సంస్థ తెలిపింది. పిచికారీ చేసిన 30 నిమిషాల్లోనే మొక్కలోకి శోషించబడి, ఎక్కువకాలం చీడ పీడలను నియంత్రిస్తుందని, మేలు చేసే కీటకాలకు సురక్షితమని వెల్లడించింది. ఈ సందర్భంగా సంస్థ వైస్ చైర్మన్, ఎండీ మయాంక్ సింఘాల్, సీఈఓ సాకేత్ భట్నాగర్ మాట్లాడారు.

ధనియాలతో ఆరోగ్యం



పంట గదిలో ఉండే రకరకాల మసాలా దినుసుల్లో ధనియాలు కూడా ప్రధానమైనవి. దాదాపు అన్ని రకాల వంటకాల్లో ధనియాలను సువాసన కోసం వినియోగిస్తుంటారు. ధనియాల్లోని ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే మన పూర్వీకులు ధనియాలను ఆహారంలో భాగం చేశారు. అయితే ధనియాలను కేవలం పంటల్లో ఉపయోగించడం ద్వారా మాత్రమే కాకుండా.. ధనియాలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఆ నీళ్లను ఉదయాన్నే తాగితే కూడా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయట. ఆరోగ్య నిపుణులు తెలిపిన ప్రకారం.. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ధనియాల నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. ధనియాల నీటితో జీవక్రియ మెరుగవుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలకు చెక్ పెట్టొచ్చు. తీసుకున్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. ధనియాల్లో విటమిన్ కె, విటమిన్ సి, విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ప్రతి రోజు ధనియాలు నానబెట్టిన నీటిని తీసుకుంటే జుట్టు రాలుడు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ బాధితులకు కూడా ధనియాల నీరు ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉండేవారు ప్రతి రోజూ ఉదయం నానబెట్టిన ధనియాల నీటిని తీసుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. ప్రతిరోజు ఉదయం నానబెట్టిన ధనియాల నీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

సూచీలకు కొనసాగిన లాభాలు

రూ.3 లక్షల కోట్లు తగ్గిన సంపద

ఎఫ్ఐఐ కొనుగోళ్లు.. రూ.3598.54 కోట్లు..

డీఐఐ విక్రయాలు.. రూ.817.51 కోట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ వరసగా రెండో రోజూ లాభాల్లో ముగిసింది. ఐటీ షేర్లలో కొనుగోళ్లు ఇందుకు దోహదం చేశాయి. ఆర్థిక ఫలితాల జోష్‌తో టాటా గ్రూపు సంస్థ ట్రెంట్ షేరు రాణించడమూ కలిసొచ్చింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 50 పైసలు పెరిగి 94.76 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 2.02% పెరిగి 117.20 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో హాంకాంగ్ మినహా మిగతా దేశాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐరోపా మార్కెట్లు మిశ్రమ ధోరణిలో ఆరంభమయ్యాయి.
బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.3.06 లక్షల కోట్లు తగ్గి రూ.474.37 లక్షల కోట్ల (4.98 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.
స్వల్ప లాభాలతో మొదలు..
క్రితం ముగింపు 74,151.04 పాయింట్లతో పోలిస్తే, ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 74,199.69 పాయింట్ల వద్ద లాభాల్లో ఆరంభమైంది. కాసేపటికే స్వల్ప నష్టాల్లోకి జారినా, మళ్లీ లాభాలబాట పట్టింది. ఒక దశలో 74,742.59 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరినా, చివరకు 308.49 పాయింట్ల లాభంతో 74,460 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 116.35 పాయింట్లు పెరిగి 23,053.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 23,118.10 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని; 22,905.10 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని ఈ సూచీ నమోదుచేసింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 1,336 పాయింట్లు; నిఫ్టీ 453 పాయింట్లు పెరిగాయి.
12 మినహా మిగతావి లాభాల్లో..
సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 12 మినహా మిగతావి లాభాల్లో ముగిశాయి. ట్రెంట్ 5.2%, ఇండిగో 4.06%, ఇన్ఫోసిస్ 3.37%, ఎన్‌టీపీసీ 2.23%, పవర్‌గ్రిడ్ 1.57%, ఎటర్నల్ 1.54%, టెక్ మహీంద్రా 1.23%, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 1.17% పెరిగాయి. ఎస్‌బీఐ 1.94%, మహీంద్రా అండ్ మహీంద్రా 1.93%, అల్ట్రాటెక్ సిమెంట్ 1.47%, టాటా స్టీల్ 1.06%, యాక్సిస్ బ్యాంక్ 0.93% నష్టపోయాయి.
స్వల్పంగా పెరిగిన జియో ప్లాట్‌ఫామ్స్ షేరు రిలయన్స్ గ్రూపునకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ షేరు శుక్రవారం 0.57% పెరిగి రూ.1,431.20 వద్ద ముగిసింది. ఇష్యూ ధర రూ.1,119తో పోలిస్తే, బుధవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైన దగ్గర నుంచి ఇప్పటివరకు 27.89% మేర ఈ షేరు పెరిగింది. మూడు రోజుల్లో కంపెనీ మార్కెట్ విలువ రూ.12,754.51 కోట్లు పెరిగి రూ.13,17,996.49 కోట్లుగా నమోదైంది. తద్వారా దేశంలో రెండో అత్యధిక మార్కెట్ విలువు గల సంస్థగా కొనసాగుతోంది. బుధవారం 26.66%, గురువారం 0.4% మేర ఈ షేరు పెరిగిన సంగతి విదితమే.
గృహోపకరణాల తయారీ సంస్థ ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్, నిత్యావసర ఉత్పత్తుల రిటెయిల్ సంస్థ రత్నదీప్, పంజాబ్ కార్బోనిక్, జీఎన్ఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) దరఖాస్తులకు సెబీ ఆమోదముద్ర వేసింది.
ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్ రూ.450 కోట్ల విలువైన తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా 7.65 కోట్ల షేర్లను విక్రయించనుంది. రత్నదీప్ రిటెయిల్ రూ.400 కోట్ల విలువైన తాజా షేర్లను, ఓఎఫ్ఎస్ ద్వారా 1.49 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది.
పంజాబ్ కార్బోనిక్ 60 లక్షల తాజా షేర్లను, ఓఎఫ్ఎస్‌లో 35 లక్షల షేర్లను విక్రయించనుంది. తాజా షేర్ల జారీ ద్వారా సమీకరించిన నిధుల్లో కొంత మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్‌లో రెండు సీఓ2 రికవరీ యూనిట్ల ఏర్పాటు కోసం కంపెనీ వాడనుంది. జీఎన్ఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 2.10 కోట్ల తాజా షేర్లను, ఓఎఫ్ఎస్‌లో 93.88 లక్షల షేర్లను విక్రయించనుంది.

రూ.36 కోట్ల అమృత్ నిధులు.. అయినా తీరని దాహం!

ఏడాది గడిచినా పూర్తికాని మంచినీటి పథకం.. 2050 సం.. నాటి జనాభా అనుగుణంగా ట్యాంకుల నిర్మాణం

50 శాతమే పనుల పూర్తి కొల్లాపూర్ చౌరస్తాలో సంపునకు స్థలం ఖరారు చేయని అధికారులు!

నాగర్‌కర్నూల్ నవంబర్ 1 (సింగిడి) :
నాగర్ కర్నూల్ మున్సిపల్ ప్రజల మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 గ్రాంట్స్ కింద నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీకి రూ.36 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయితే నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా పనులు ఆశించిన వేగంతో సాగకపోవడంపై పట్టణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన పథకం అధికారుల నిర్లక్ష్యంతో జాప్యానికి గురవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
ఐదు ట్యాంకులు.. 37.5 కిలోమీటర్ల పైప్‌లైన్.
నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు అమృత్ 2.0 నిధులతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.



ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా నుండి మున్సిపల్ మొత్తంలో 37.5 కిలోమీటర్ల పొడవున పైప్‌లైన్ నిర్మించడంతో పాటు ఒక సంపు, ఐదు నీటి ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. కొల్లాపూర్ చౌరస్తాలో సంపుతోపాటు ఒక ట్యాంకు, నాగనూలు రోడ్డులో ఒకటి, ఉయ్యాలవాడలో ఒకటి, ఓంనగర్ కాలనీలో ఒకటి, శ్రీపురం రోడ్డులో మరో ట్యాంకు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పనులను మహబూబ్‌నగర్ డివిజన్ పబ్లిక్ హెల్త్ శాఖ చేపట్టనుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ జనాభా 2050 సంవత్సరం నాటికి 80 వేలకు చేరనుందని అందుకు అనుగుణంగా ఐదు ట్యాంకుల నిర్మాణం వీటి నీటి నిల్వ సామర్థ్యం 33 లక్షల లీటర్లు కాగా
ప్రస్తుతం పట్టణంలో ఉన్న ట్యాంకుల నీటి సామర్థ్యం 24 లక్షల లీటర్లు మొత్తం 57 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంతో 2050 సంవత్సరం నాటి జనాభాకు అనుగుణంగా ఈ ట్యాంకులు నిర్మాణం అవనున్నాయి.
రూ.13 కోట్లతో పనులు.. పూర్తయింది సగమే!
అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటి వరకు సుమారు రూ.13 కోట్లతో పనులు చేపట్టారు. మొత్తం 37.5 కిలోమీటర్ల పైప్‌లైన్‌కు గాను 14 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. మొత్తంగా సుమారు 50 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయన్న దానిపై స్పష్టత లేకపోవడం పట్టణవాసుల్లో ఆందోళన కలిగిస్తోంది.
సంపునకు స్థలం ఎక్కడ?
కొల్లాపూర్ చౌరస్తాలో నిర్మించాల్సిన సంపునకు ఇప్పటివరకు స్థలాన్ని ఖరారు చేయకపోవడం గమనార్హం. కీలకమైన నిర్మాణానికి స్థల ఎంపికే పూర్తికాకపోవడంతో పనులు మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. రూ.36 కోట్లతో చేపట్టిన పథకంలో ఇప్పటికే రూ.13 కోట్ల మేర పనులు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



వేసవికి ముందే పూర్తిచేస్తే ఉపశమనం..
పట్టణంలో మంచినీటి సరఫరా మెరుగుపడుతుందని ఆశించిన ప్రజలకు పనుల జాప్యం నిరాశ కలిగిస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో వేడిమి, నీటి ఎద్దడి పెరిగే అవకాశాలపై ఆందోళన చెందుతున్న పట్టణవాసులు.. పథకాన్ని సకాలంలో పూర్తి చేసి ఉంటే వేసవిలో కొంత ఉపశమనం లభించేదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, సంపునకు స్థలం ఖరారు చేసి అన్ని నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి మెరుగైన మంచినీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

విల్లా మేరీ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవం









హైదరాబాద్ బ్యూరో , నవంబర్ 1 (సింగిడి) :
సోమాజిగూడలోని విల్లా మేరీ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్‌లో 2023–26 బ్యాచ్ విద్యార్థినుల స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు డిగ్రీలు ప్రదానం చేశారు. మహిళా సాధికారతలో నాణ్యమైన విద్య కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రేవతి దేవి మాథుర్ వార్షిక నివేదికను సమర్పించారు. ఓవరాల్ టాపర్‌గా ఖహ్కషాన్ సమ్రీన్, స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్‌గా మేకల శ్రీ సాయి సాత్విక అవార్డులు అందుకున్నారు. కళలు, కామర్స్, సైన్స్, బీజినెస్ అడ్మిని స్ట్రేషన్ విభాగాలకు చెందిన మొత్తం 385 మంది విద్యార్థినులకు డిగ్రీలు ప్రదానం చేయగా, 338 మంది ప్రత్యక్షంగా పట్టాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాయిస్ కాల్స్, ఎస్సెమ్మెస్‌ల కోసం.. జియో కొత్త ప్లాన్స్

ప్రముఖ టెలికాం కంపెనీ జియో కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్లు ప్రకటించింది. నాలుగు వాయిస్ ఓన్లీ ప్లాన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే వీటిల్లో వాయిస్ కాల్స్, మెసేజ్‌లు మాత్రమే లభిస్తాయి. డేటాతో సంబంధం లేకుండా కేవలం వాయిస్, ఎస్సెమ్మెస్ ప్లాన్లు మాత్రమే తేవాలని ట్రాయ్ ఇటీవల నిబంధనలు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ఇప్పటికే ఇలాంటి ప్లాన్లు ప్రకటించాయి. తాజా జియో కూడా రూ.147, రూ.177, రూ.196, రూ.197 ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. వీటిని అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.
'రిలయన్స్ లాభం రూ.29,550 కోట్లు
రూ.147 ప్లాన్ 22 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. అపరిమిత వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. 300 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి.



రూ.177 ప్లాన్ 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాల్స్+ 300 ఎస్సెమ్మెస్‌లు అందిస్తుంది.
రూ.196 ప్లాన్ 30 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. అపరిమిత వాయిస్ కాల్స్+ 300 ఎస్సెమ్మెస్‌లు పొందొచ్చు.
రూ.197 ప్లాన్ క్యాలెండర్ నెల వ్యాలిడిటీతో వస్తోంది. అంటే ఆ నెలలో ఉండే మొత్తం రోజుల పాటు ఈ ప్యాక్ పనిచేస్తుంది. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 300 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి.
చౌకగా జియో ప్లాన్
అయితే, ఎయిర్‌టెల్ వాయిస్ ఓన్లీ ప్లాన్ రూ.185 నుంచి ప్రారంభమవుతుండగా.. ఈ ప్లాన్ వ్యాలిడిటీ 28 రోజులు. వొడాఫోన్ ఐడియా ఈ ప్లాన్‌లను రూ.179 ప్రారంభ ధరతో తీసుకొచ్చింది. దీని వ్యాలిడిటీ 28 రోజులు. ఈ ప్లాన్లతో పోలిస్తే జియో వాయిస్ ఓన్లీ ప్యాక్‌ను రూ.147 నుంచే తీసుకురావడం గమనార్హం. అయితే, దీనికి వ్యాలిడిటీ 22 రోజులు మాత్రమే. ఈ ప్లాన్‌లలో డేటా, ఓటీటీ వంటి ఇతర ప్రయోజనాలేవీ ఉండవు. ఫీచర్ ఫోన్లు వాడుతూ, మొబైల్ డేటా అవసరం లేని వారికి ఇవి ఉపయోగకరం. వైఫై మీద ఇంటర్నెట్ వినియోగించే వారికీ ఈ ప్లాన్లు పనికొస్తాయి. దీంతో రీఛార్జ్ భారం తగ్గుతుంది. కాగా.. జియో ఇప్పటికే రూ.448 (84 రోజుల కాలపరిమితి), రూ.1748 (336 రోజుల వ్యాలిడిటీ)తో వాయిస్ కాల్స్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే.

భారీగా తగ్గిన వెండి ధర

జనవరిలో కిలో రూ.4లక్షలు- అక్టోబర్‌లో రూ.1.82లక్షలకు డ్రాప్

విలువైన లోహాల ధరలు భారీగా పతనమవుతున్నాయి. ఒకప్పుడు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు క్రమంగా దిగివస్తున్నాయి. ముఖ్యంగా వెండి ధరలో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1.82 లక్షలకు చేరగా, 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.41 లక్షల వద్ద కొనసాగుతోంది. ఈ ఏడాది జనవరిలో ఆకాశాన్నంటిన ధరలతో పోలిస్తే రెండు లోహాల విలువ గణనీయంగా తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, ముడిచమురు ధరల పెరుగుదల, మదుపరుల పెట్టుబడి వ్యూహాల్లో మార్పులు ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి.
వెండి ధరలో భారీ పతనం
వెండి ధరలో గణనీయమైన మార్పు వచ్చింది. ఈ ఏడాది జనవరిలో కిలో వెండి ధర ఏకంగా రూ.4 లక్షలు పలికింది. దీంతో వెండి కొనుగోలు చేయాలంటే సామాన్యులు వెనకడుగు వేసే పరిస్థితి వచ్చింది. అయితే ఇప్పుడు అదే వెండి ధర రూ. 1.82లక్షలకు దిగివచ్చింది. అంటే పది నెలల వ్యవధిలోనే దాదాపు సగానికిపైగా పడిపోయింది. శనివారం కిలో వెండి ధర రూ.1,82,737గా ఉంది. గతంలో భారీగా పెరిగిన వెండి ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభిస్తోంది. అయితే ధరలు మరింత తగ్గుతాయా? మళ్లీ పుంజుకుంటాయా? అన్నది అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంది.
వెండి ధరలను ప్రభావితం చేస్తున్నవి ఇవే!
ప్రస్తుతం వెండి మార్కెట్ తీవ్రమైన ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది. 2025, 2026 ప్రారంభంలో ఉన్న వెండి కొరత (సప్లై క్రంచ్) ఇప్పుడు లేదు. కానీ దాని స్థానంలో కొత్త ఆర్థిక సవాళ్లు మొదలయ్యాయి. మెటల్స్ ఫోకస్ నివేదిక ప్రకారం, రానున్న రోజుల్లో వెండి ధరల్లో, మార్కెట్ సరఫరాలో చాలా పెద్ద మార్పులు వచ్చే అవకాశం ఉంది.



ప్రస్తుతం మదుపరులను కలవరపెడుతున్న ప్రధాన అంశం ఏమిటంటే, వెండి సప్లైకు ఉన్న అడ్డంకులు క్రమంగా తొలగిపోతున్నాయి. పైగా 2027 నాటికి ఈ లోహం మిగులు (సర్‌ప్లస్) వైపు పయనిస్తోంది. దీని వల్ల మార్కెట్లో డిమాండ్ కంటే సరఫరా ఎక్కువ అవుతుంది. ఫలితంగా రానున్న రోజుల్లో వెండి ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది.
మరో వివిధ దేశాల్లో వెండి నిల్వలు భారీగా పెరుగుతున్నాయి. ఉదాహరణకు లండన్ వాల్ట్‌లో 2026 సెప్టెంబర్ నెల ముగిసే నాటికి ఏకంగా 932 మిలియన్ ట్రాయ్ ఔన్సుల మేర వెండి నిల్వలు ఉన్నాయి. ఇది గత నాలుగేళ్లలో అత్యంత గరిష్ఠం. దీనితో సిల్వర్ ధరలపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోంది.
ఈటీఎఫ్‌లు కాకుండా, మార్కెట్లో నేరుగా ట్రేడింగ్ చేయడానికి అందుబాటులో ఉన్న వెండి నిల్వలు కూడా 267 మిలియన్ ఔన్సులుగా ఉన్నాయి. ఇది 2025 అక్టోబర్ నాటి నిల్వలతో పోల్చితే దాదాపు రెట్టింపు కావడం గమనార్హం. అమెరికా, చైనా, భారత్‌ల్లోని ప్రధాన కమోడిటీ ఎక్స్ఛేంజీల్లో కూడా వెండి నిల్వలు స్థిరంగా పెరుగుతున్నాయి. వీటికి తోడు అమెరికా సెంట్రల్ బ్యాంక్ (యూఎస్ ఫెడ్) నిర్ణయాలు కూడా వెండి ధరలను ప్రభావితం చేస్తున్నాయి. 2026 డిసెంబర్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతేకాదు 2027లో కనీసం మరో రెండుసార్లు ఈ కీలక వడ్డీ రేట్లు పెంచే సూచనలు కనిపిస్తున్నాయి. ఇది కూడా పనిడి, వెండి ధరలను ప్రభావితం చేసే అవకాశం కనిపిస్తోంది. వాస్తవానికి వెండిపై ఎలాంటి వడ్డీ లేదా డివిడెండ్ రాదు. అందువల్ల యూఎస్ ట్రెజరీ బాండ్ల లాభాలు పెరుగుతుండడంతో, ఇన్వెస్టర్లు వెండిని విక్రయించి ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ అసెట్స్‌లో పెట్టుబడులు పెడుతున్నారు.



డీజిల్ ఎగుమతులపై విండ్‌ఫాల్ ట్యాక్స్ పెంపు

డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతులపై కేంద్రం విండ్‌ఫాల్ గెయిన్స్ ట్యాక్స్‌ను పెంచింది. అయితే, పెట్రోల్‌పై సుంకాన్ని మాత్రం సున్నాకు తగ్గించడం గమనార్హం. అక్టోబర్ 31 నుంచి రెండు వారాల పాటు ఈ నిర్ణయాలు అమల్లో ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా నిర్ణయంతో డీజిల్ ఎగుమతులపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం రేటు గతంలో లీటరుకు రూ.8.5 ఉండగా.. ఇప్పుడు రూ.11.5కు పెంచింది. విమాన ఇంధనం ఎగుమతులపై లీటర్‌కు ఈ పన్నును రూ.10.5 నుంచి రూ.11కు పెంచింది. ఇక, పెట్రోల్ ఎగుమతులపై ట్యాక్స్ లీటరుకు రూ.2.5 ఉండగా.. దీన్ని సున్నాకు తగ్గించింది. దేశీయంగా వినియోగిస్తున్న డీజిల్, పెట్రోల్‌పై ప్రస్తుతం ఉన్న సుంకాల రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయంగా ఇంధన లభ్యతను పెంచడానికి ప్రభుత్వం ఇటీవల విండ్‌ఫాల్ పన్ను విధించింది. ఇందులో భాగంగా మార్చి 27న డీజిల్, ఏటీఎఫ్‌లపై.. మే 16 నుంచి పెట్రోల్ ఎగుమతులపై ఎగుమతి సుంకాన్ని పెంచింది.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కీలక సమావేశం

హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో తీర్మానాలు ఆమోదం చేయడం జరిగింది.
గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటిని రద్దు చేసి తక్షణమే ఎన్నికలు పెట్ట
ప్రెస్ క్లబ్ కమిటీ కాలపరమితి అయిపోయిన రెండేళ్ల నుండి ఎన్నికలు పెట్టకపోవడం ఈ సమావేశం విచారం వ్యక్తం చేసింది
బైలా కమిటీని తిరస్కరిస్తున్నాం బైలా పేరుతో కాలియాపన చేస్తాం అంటే కుదురదు



వరంగల్, (సింగిడి): పాత బైలా ద్వారా ఎన్నికైన కమిటి. ఆ బైలను విస్తరించడం అనైతికం. బైలా కమిటీక పేరుతో ప్రకటిం చిన దానిలోని మా యూనియన్ నేతలు ఆ కమిటీ నుండి తప్పుకోవడం జరుగుతుంది. సోమవారం గ్రీవెన్స్ లో వరంగల్ హనుమకొండ కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలి. ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం స్టీరింగ్ కమిటీని రెండు జిల్లాల యూనియన్ నేతల ద్వారా సభ్యుల నియామ కం చేపట్టాలి. గత ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ కమిటీలో సభ్యులుగా నియామ కమైన మన యూనియన్ సభ్యులకు అత్యవసర సమావేశం నిర్వహిం చాలి. ప్రెస్స్ ఎన్నికల కోసం దశల వారిగా యూనియన్ తరువున ఉద్యమాల కోసం అందరు సిద్దగా ఉండాలి. అని సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా కమిటీ నేతలు సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయిం చడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ, డెస్క్ జర్నలిస్టు కన్వీనర్ శంకేసి శంకర్‌రావు, రాష్ట్రనేతలు చిలుముల సుధాకర్, కక్కెర్ల అనిల్ కుమార్ పొగాకుల అశోక్ దొంతు నవీన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కాపురి సుధాకర్ కార్యదర్శి హర్షం రాజ్ కుమార్, హన్మకొండ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భూరం ప్రశాంత్, కార్యదర్శి తాళ్లపల్లి వేణుగోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్ కుమార్, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్స్ కమటం వేణుగోపాల్, శ్రీకాంత్, డిజిటల్ మీడియా అధ్యక్షుడు అరెల్లి కిరణ్, కార్యదర్శి నాగరాజు, కెమెరామెన్ అధ్యక్షుడు చందు, బండి రవి, అమీర్, మునీర్, ఎస్ హరి, యుగేందర్, సంతోష్, విజయ్, ప్రభాకర్, అనిల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ తరగతులకు హాజరు కావాలి : ప్రిన్సిపాల్ వి. వెంకటేశులు

సూర్యాపేట ప్రతినిధి, (సింగిడి): ఓపెన్ డిగ్రీ తరగతులకు విద్యార్థులు తప్పక హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ ప్రొఫెసర్ వి.వెంకటేశులు అన్నారు. ఆదివారం 1,3,5, సెమిస్టర్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకోవాలని కోరిక ఉండి వివిధ కారణాలవల్ల అర్ధాంతరంగా చదువు కొనసా గించలేక పోయిన విద్యార్థులకు ఓపెన్ డిగ్రీ అద్భుత అవకాశమని అన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులు నిత్యం అందుబాటులో ఉంటారని



విద్యార్థులకు కావల సిన అన్ని రకాల సదుపాయాలు కళాశాల కల్పిస్తుందని తెలిపారు. దేశంలో పేరు ప్రఖ్యాతలు కలిగిన ఎంతో మంది ప్రముఖులు ఓపెన్ డిగ్రీలో చేరి తమ లక్ష్యాలను సాధించారని అన్నారు. ఈ అకాడమిక్ ఇయర్ నుండి బీకాం, బీఎస్సీ గ్రూపుల వారికి ప్రాక్టికల్స్ కళాశాలలో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో అన్నదాత ల పడిగాపులు

అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం
బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి



నల్లగొండ ప్రతినిధి, (సింగిడి): నెల రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లలో మాత్రం కద లిక కనిపిం చడం లేదు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వ ర్షిత్ రెడ్డి అని అన్నారు . ఆదివారం నల్లగొండ ఆర్జాలబావి కొను గోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లా డుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముం దే జిల్లాలో వరి సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి, అవసరమైన కొనుగోలు కేంద్రాలు, గన్నీ సంచు లు, హమాలీలు, రవాణా వాహ నాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చే యాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యత ను విస్మరించిందని విమర్శించా రు. కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వస్తుందో ముందుగానే అంచనా వేయలేని పరిస్థితి నెల కొందని, అధికారుల మధ్య సమ న్వయ లోపం రైతులకు శాపంగా మారిందని ఆరోపించా రు. ఇప్పటికే అకాల వర్షాలు, ముసు రు రైతులను మరింత ఆందోళన కు గురిచేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షా లకు తడిసి ముద్దవుతుండటం తో నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందన్నారు. పంటను కాపా డుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నా అధికారు లు కనీస రక్షణ ఏర్పాట్లు చేయక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం కనీస మ ద్దతు ధరతో పాటు ధాన్యం సే కరణకు అ వసరమైన సహకారం అందిస్తు న్నప్పటికీ, రాష్ట్రప్రభు త్వం కొను గోలు కేంద్రాల నిర్వహణ, కాంటాలు, ధాన్యం తరలింపు లో విఫ ల మవుతోందని ఆరోపిం చారు.మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ తక్షణమే స్పందించాలి కేంద్రాల్లో ప్రాంతాలు వేయాలని సూచించారు. రైతులను ఆదుకోవా ల్సిన సమ యంలో ప్రజాప్రతినిధులు రాజ కీయ ప్రయోజ నాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని వి మర్శించారు. ఇప్పటికై నా కాంగ్రెస్ ప్రభు త్వం, జిల్లా యంత్రాంగం స్పందిం చి ధాన్యం కొనుగోళ్లు, కాంటాలు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల ను ఇలాగే నిర్ల క్ష్యం చేస్తే భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తు న ప్రజా ఉద్యమాలకు సిద్ధమవు తుందని హెచ్చరించారు.ఈ కా ర్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వా మి, నాయకులు వంగూరి రాఖీ, పాలకూరి రవిగౌడ్, మంగలిపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న కుటుంబానికి 41,000 వేలు అందజేసిన జనయేత్రీ కుటుంబ సభ్యులు

మిర్యాలగూడ, (సింగిడి):మంచానికే పరిమితం అయ్యి, ఏ పని చేయలేక కుటుంబ పోషణ భారంగా మారి ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచి మీకు నేనున్నాను, నా కుటుంబ సభ్యులు అందరూ ఉన్నారు అని భరోసా ఇచ్చి ఎన్నో స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేస్తూ, ఎంతో మంది కి సహాయ సహకారాలు అందిస్తు ఉభయ తెలు గు రాష్ట్రాలలో తనదైన ముద్ర వేసుకున్న జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థా పకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపుకు చెందిన బంటు వెంకన్న కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని తమ యొక్క సేవా సంస్థలో సమాచారం తెలపగానే స్పందించి వారి కుటుంబానికి తోచి నంత సహాయం చేసి మొత్తంగా 41,000 వేల రూపాయలను జనయే త్రి కుటుంబ సభ్యుల ద్వారా సమకూర్చి వారి కుటుంబ సభ్యుల కు అందజేశారు. జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ మాట్లాడుతూ నేను పెట్టిన



చిన్న మె సేజ్ చూసి తమ యొక్క కుటుంబ సభ్యులందరూ తమ వంతు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలుపుతూ, ఆపదలో ఉన్నవారికి తమ వంతు చేయూ త నివ్వాలని ఇంకా ముస్ముందు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు తమ కుటుంబ సభ్యులందరూ నిర్వహించడానికి ముందుండాలని వారు కోరారు.

కొరటికల్ గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎల్లంకి యాదగిరి



మునుగోడు, (సింగిడి): మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి గౌడ, కొరటికల్లు గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా, యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన గౌడ కులస్తులందరికీ పేరు పేరునా ధన్యవా దాలు తెలుపుతున్నానని అన్నారు. సంగం బలోపేతం చేయడానికి కృషి పట్టుదలతో పనిచేస్తానని, సంఘానికి అండగా ఉంటానని అన్నారు, ఉపాధ్యక్షులుగా అయితగోని సైదులు, నకరికంటి యాదగిరి, కోశాధి కారిగా, అయితగోని మల్లేష్, ఎల్లంకి యాదయ్య, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో, అయితగొని యాదయ్య, వెంకన్న, నరసింహ, చంద్రయ్య, స్వామి, పల్లె లింగస్వామి, చేనగోని శ్రీనులు, పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. భద్రత మరిచారు!

మార్జిన్లకు మట్టి కరువు.. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు కరవు



కోదాడ,(సింగిడి): కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డునుంచి మేళ్లచెరువు వెళ్లే మార్గంలో నూతనం గా తారు రోడ్డు నిర్మించి 20 రోజులు గడు స్తున్నా భద్రతా చర్యలు చేపట్టక పోవ డంపై వాహన దారు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయినా ఇరువైపులా మార్జిన్లకు మట్టి నింపలేదు. దీంతో రోడ్డు అంచులు కోతకు గురవుతున్నాయి. వాహనాలు పక్కకు వెళ్లే సమయంలో అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.రోడ్డుపై పేరుకుపోయిన మట్టి, దుమ్ము వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రోడ్ మార్కింగ్స్ వేయకపోవడంతో రాత్రివేళ ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోంది. కొత్త రోడ్డు నిర్మాణంతో ప్రయాణం సాఫీగా సాగుతుందని ఆశించిన వాహనదారులకు భద్రతా లోపాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మార్జిన్లకు మట్టి నింపడంతో పాటు హెచ్చరిక బోర్డులు, మార్కింగ్స్ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

తిమ్మంపేటలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఆలయ నిర్మాణానికి మంత్రిసీతక్క ప్రత్యేక చొరవ: పూజారి సురేందర్



ములుగు ప్రతినిధి, (సింగిడి): మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలోని బీసీ కాలనీ కూడలి వద్ద శ్రీ హనుమాన్ దేవస్థానం నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. గుడి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వా మి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనతో, మండల పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి సురేందర్ మాట్లాడుతూ, హనుమాన్ ఆలయ నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు మంత్రి సీతక్క చొరవ తీసుకు న్నారని తెలిపారు. ఆలయ నిర్మాణానికి నిధులు కావాలని కోరిన వెంట నే స్పందించి, ఇచ్చిన మాట ప్రకారం నిధులు సమకూర్చడం పట్ల గ్రామ ప్రజల తరఫున మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రామస్తులందరి సహకారంతో ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆకాంక్షిం చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్నపెళ్లి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శానం నిర్మల, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బసారీకారి హరికృష్ణ, గుండు నర్సయ్య, కొండ ముసలి, లొంక రాజు, దుర్గం బిక్షపతి, రెడ్డి శ్రీను, హనుమాన్ గుడి చైర్మన్ చిటమట రాజశేఖర్, తిమ్మంపేట గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర రాజు, ముక్కెర రజనీకాంత్, మల్లెల కమలాకర్, రెడ్డి పవన్, వడ్ల సంతోష్, కోటి రామ్, తాటి నరసింహారావు, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన సేవలో దాతల చేయూత..
1,200 మందికి అన్నప్రసాదం



కోదాడ,(సింగిడి): అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో 26వ రోజు అన్నప్రసాద వితరణ భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ సందర్భంగా సుమారు 1,200 మంది మాలధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. బుర్రా పుల్లారెడ్డి–సుధారాణి దంపతులు, వారి కుమారుడు బుర్రా ప్రమోద్ రెడ్డి దంపతులు, పసుమర్తి హరిప్రకాష్–ప్రత్యూష దంపతులు మహారాజ పోషకులుగా వ్యవహరించి అన్నదానానికి సహకరిం చారు. ఈ సందర్భ ంగా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పందిరి వీరయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, గంగరబోయిన సాయి, ఆవుల వీరబాబు, కనకయ్య, జెర్రిపోతుల రాము, కొమెర వెంకన్న, ఈదుల సత్యం, ఆశీర్వాదం, సిద్దేపల్లి లక్ష్మయ్య తదితరులు, మాలధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలపై ఆరా..!

కాలనీల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టిన సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్



వనపర్తి ప్రతినిధి, (సింగిడి): గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పు డు పరిష్కరిస్తామని పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మార్నిం గ్ వాక్‌లో భాగంగా గ్రామంలోని 3, 4వ వార్డు ల్లో ఆయన పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లా డారు. కాలనీల్లో నేలకొన్న సమస్యలను ప్రత్య క్షంగా పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పర్యటనలో భాగంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలను సర్పంచ్ స్వయంగా దగ్గరుండి ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే



అవసరమైన ప్రాంతాల్లో నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో అవసర మైన ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే అవసరమైన చోట్ల కంపచెట్ల తొలగింపు, డ్రైనేజీల పరిశుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, క్లోరి నేషన్ చేపట్టడం వంటి చర్యలు తీసుకుంటా మని తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదు పాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాజిలి గణేష్, ముష్టి కురుమయ్య, మొగిలి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటయ్య, బోయిన్ కృష్ణ, కావలి శివ, యాదగిరి, బోయిన్ యాది, గణేష్, కావలి యాది, రమేష్, బాలరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వండి

ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి: జి.దేవీ ప్రసాద్
మాజీ ఎమ్మెల్యే కంచర్ల



నల్లగొండ ప్రతినిధి, (సింగిడి): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు, పట్టభద్రులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు గుండవరపు దేవీ ప్రసాద్ రావు, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చా రు. ఆదివారంభూగర్భ జలవనరుల శాఖ లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిం చి పదవీ విరమణ పొంది న ఆకునూరు లక్ష్మయ్యకు నిర్వహించిన సన్మాన సభలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలం గాణ ఉద్యమంలో టీఎన్జీవో లు కీలక పాత్ర పోషించారని దేవీ ప్రసాద్ గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ కల్పిం చడంతో పాటు ఉద్యోగులు ప్రశాంతంగా విధులు నిర్వహించే వాతావరణం ఉండేద న్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నా యని, ఇప్పటివరకు 180 మంది ఉద్యోగు లను సస్పెండ్ చేశారని ఆరోపించారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలు అందడం లేదని విమర్శిం చారు. ఉద్యో గుల సమస్యలను పట్టించు కోని కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రుల ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పాలని కోరారు. కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడు తూ ఆకునూరు లక్ష్మయ్య భూగర్భ జలవన రుల శాఖలో అనేక బాధ్యతలను సమర్థవం తంగా నిర్వ హించి మంచి పేరు సంపాదిం చుకున్నా రని ప్రశంసించారు. లక్ష్మయ్య పదవీ విరమ ణ సభను టీఎన్జీవో హాలులో నిర్వహించ కుండా కొందరు అడ్డుకోవడం బాధాకరమ న్నారు. లక్ష్మయ్య భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని, బీఆర్ఎస్ చేరి పానగల్లుకు పూర్వవైభవం తీసుకురావాల ని ఆహ్వానించారు. పార్టీలో సముచిత గౌరవం, స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నల్ల గొండ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్ రావు, కొండూరు సత్యనారాయణ, కార్పొ రేటర్లు కొండూరు దీపిక, ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జమాల్ ఖాద్రి, పెరిక కరణ్ జయరాజ్, యాట జయప్రద రెడ్డి, జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్‌తో పాటు పలువురు టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పండితులు సుధాకర్ ఆచారి గృహప్రవేశానికి మాజీ మంత్రి

నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, (సింగిడి): వనపర్తి పట్టణంలోని కేడీఆర్ 32వ వార్డుకు చెందిన పండితులు సుధాకర్ ఆచారి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులైన సుధాకర్ ఆచారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో వారు సుఖసంతోషాలతో, సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, బైక్ అమర్, తోట శీను తదితరులు పాల్గొని సుధాకర్ ఆచారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీలు మారుతున్న కడియం శ్రీహరి
గుడిసె వాసులకిచ్చిన హామీలను విస్మరించావా

ఘాటుగా విమర్శించిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ, (సింగిడి): వెన్నుపోటు పొడుస్తూ పార్టీలు మారుతున్న కడియం శ్రీహరి గుడిసె వాసులకిచ్చిన హామీలను విస్మరిచావా అని మాజీ ప్రభు త్వ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఘాటుగా విమర్శించారు. కాజీపేట చౌర స్తాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మినీ భాస్కర్ మాట్లా డుతూ దాదాపు మూడు నాలుగు దశాబ్దా లుగా వైఎస్సార్ నగర్‌లో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాం తంలో దేవాలయాలు, ప్రజలకు ప్రభుత్వా లు ఏర్పాటు చేసిన రోడ్లు, విద్యుత్ దీపాలు, మౌలిక వసతులు, నల్లా నీళ్ల సౌకర్యం ఉన్నాయన్నారు. అదేవిధంగా ఇక్కడే రైల్వే రిటైర్డ్ అధికారుల కోసం కార్యాలయం నిర్మాణం చేయడం జరిగిం దన్నారు. 30 ఏండ్ల క్రితం స్వర్గీయ ప్రణ య్ భాస్కర్, విజయ రామారావు, కడియం శ్రీహరి ఈ అర్బన్ సీలింగ్ ల్యాండ్‌లో బస్టాండ్ కట్టాల ని ప్రతిపాదనలు పంపడం జరిగిందని గుర్తు చేశారు. 2014 ఎన్నికల సమయం లో నేను, నాటి ఎంపీ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రచారంలో ఇక్కడి గుడి సెవాసుల కు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

మరి ఇప్పుడు కేసీఆర్‌కి వెన్నుపోటు పొడిచిన కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతు న్నాడనీ విమర్శించారు. కాంగ్రెస్ నాయకులే వై ఎస్ఆర్ పేరిట కాజీపేటలో గుడిసెలు ఏర్పాటు చేయిం చారనీ ఆయన పేర్కొన్నా రు. ల్లీపుట్ నాయిని రాజేందర్ రెడ్డి వైఎస్ ఆర్ నగర్ గుడిసెల వాసుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాడనీ విమర్శిం చారు. నాడు వైఎస్ఆర్ నగర్ గుడిసెల వాసులకు అండగా ఉంటానని ప్రగల్భాలు పలికి నేడు మాట మారుస్తున్నాడనీ దుయ్యబట్టారు. వైఎస్ఆర్ నగర్ వద్ద ఉన్న కాంప్లెక్స్ కి 15 ఏండ్లలో రాని పర్మిషన్ నాయిని ఎమ్మెల్యే కాగానే ఎలా వస్తుందనీ ఆయన ప్రశ్నించా రు.ఒకడు తోట రాముడు, మరొకరు లిల్లీ పుట్ గాడు తనపై చిల్లర విమర్శలు చేస్తు న్నారనీ మండి పడ్డారు.సోమవారం వైఎస్ ఆర్ నగర్ నుంచి కాజీపేట ఎంఆర్వో కార్యా లయం వరకు ర్యాలీ గా వెళ్లడం జరుగు తుందని తెలిపారు.కార్యక్రమంలో మాది కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి రాష్ట్ర కార్య వర్గ మాజీ సభ్యులు నార్లగిరి రమేష్, మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగ రావు, సోదా కిరణ్, తండమల్ల వేణు, డివిజన్ అధ్యక్షు లు పాలడుగుల శివకుమా ర్, రంజిత్, ఆర్టీ ఏ మాజీ మెంబర్ కాటా పూర్ రాజు, సీనీ యర్ నాయకులు సుంచు కృష్ణ, మర్యా ల కృష్ణ, నయీంజుబేర్, అఫ్జల్, యాదగిరి, ర ఘు, ప్రభాకర్, ఎస్కే మహమూద్, రాబర్ట్, బాచి, బరిగెల వినయ్, శ్రీను, లీగల్ సెల్ బాధ్యులు నాయిని రవి, లు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే ఆదేశం



చిట్యాల, (సింగిడి):నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఊరుమడ్ల రైల్వే గేట్ సమీపంలో రైతులు నిల్వ చేసిన ధాన్యం రాశులు రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిపోవడంతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందించారు. ధాన్యం రాశుల పరిస్థితిని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. ఈ మేరకు అక్కడికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైల్వే గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కల్లం అధికారిక కొనుగో లు కేంద్రం కాదని, దానికి ఇప్పటివరకు అనుమతి లేకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని రైతు బాధ్యులు కోమటిరెడ్డి రామిరెడ్డి, కొమిడాల నర్సిరెడ్డి వివరించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే నల్లగొండ జిల్లా డీఎస్ఓకు ఫోన్ చేసి మాట్లాడారు. సదరు కేంద్రానికి అధికారిక అను మతులు మంజూరు చేసి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని సూచిం చారు. అంతేకాకుండా అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కూడా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజాప్రత

ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా బిక్కనూర్ నేతల నిరసన

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి రామ్‌లీలా

మైదానంలో పాల్గొన్న నాయకులు

బిక్కనూర్, (సింగిడి): ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి కామారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కైలాస్ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసిసి కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంకన్న గారి నాగరాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, తిప్పాపూర్ పిఏసిఎస్ చైర్మన్ తిరుపారి భీమ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకం రాజు తదితరులు ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.



కులగణనతోనే బీసీలకు సామాజిక న్యాయం

తాటిపాముల వెంకట్రాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు



నల్లబెల్లి, (సింగిడి): దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు బీసీ కులగణన చేపట్టి, జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో బీసీలకు సముచిత వాటా కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వరంగల్‌లోని బాపూజీ కమ్యూనిటీ హాలులో చెలుకల రాజు అధ్యక్షతన నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన తర్వాత ఇప్పటివరకు దేశంలో సమగ్ర బీసీ కులగణన జరగలేదన్నారు. పాలక ప్రభుత్వాలు బీసీల జనాభా లెక్కలను సేకరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. జనాభా గణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్,కేటాయించక పోవడం, ప్రతి కులానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వకపోవడం వల్ల బీసీల జనాభా వివరాలు స్పష్టంగా వెల్లడయ్యే అవకాశం లేదన్నారు. స్థానిక సంస్థలు, చట్టసభలు, విద్య, ఉద్యోగాలు, బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం వాటా కల్పించాలని కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తోందని వెంకట్రాములు విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చట్టం చేసి కేంద్రానికి పంపడంతోనే సరిపెట్టుకుందని అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.వనాస ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వనరులు, జాతీయ సంపదపై అన్ని సామాజిక వర్గాలకు సమాన హక్కులు కల్పించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి,తీసుకు రావాలన్నారు. చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన సమితిని గ్రామ, మండల స్థాయిల్లో బలోపేతం చేసి సభ్యత్వ నమోదు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అన్ని మండలాల్లో కరువు పరిస్థితులు,నెల కొన్నాయని, రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రూ. 50 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ సాధించాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, అర్హులైన పేదలకు 14 రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీపై అందించాలని సూచించారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయ ప్రాతినిధ్యాన్ని, పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నిర్మాణ బాధ్యులు పనాస ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి అనుప్రసాద్, ఉపాధ్యక్షులు ఆరెల్లి ప్రభాకర్, గోపనపల్లి నర్సయ్య, గడ్డం నరసింహారావు, గొల్లపల్లి సదాశీను, పుల్లూరి కుమారస్వామి, టి.రాంబాబు, సోమన్నగౌడ్, శైలజ, సహాయ కార్యదర్శులు పుల్లా ఎల్లగౌడ్, చీకటి ప్రకాష్, మచ్చ కుమారస్వామి, బక్కం రాజు, పెద్దూరి నాగరాజు, తంగళ్లపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏక్తా దివస్ పరేడ్ లో పాల్గొన్న సర్పంచ్ పబ్బు సతీష్

కమలాపూర్, (సింగిడి): దేశ తొలి ఉపప్ర ధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయ ంతిని పురస్కరిం చుకుని, గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా జిల్లా ఏక్తా నగర్ లో నిర్వహించిన జాతీయ ఏక్తా దివస్ పరేడ్ లో కమలా పూర్ సర్పంచ్ పబ్బు సతీష్ పాల్గొన్నా రు. గుజరాత్ రాష్ట్రం లోని కెవా డియా (ఏక్తానగర్) లో రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ కు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఆహ్వా నితులను ఆహ్వానించారు. హన్మకొండ జిల్లా నుండి కమలాపూర్ సర్పంచ్ పబ్బ సతీష్ ప్రత్యేక అహ్వానితునిగా శుక్ర, శనివారం రెండు రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరైన పరేడ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాజ్ పాయ్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత, పలు శాఖల అధికారుల కు, కేంద్ర ప్రభుత్వం, గుజరాత్ ప్రభుత్వంకు సర్పంచ్ పబ్బు సతీష్ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఇంతటి అరుదైన గౌరవం పొంది వేడుకల్లో ఆహ్వాని తులుగా పాల్గొనడం అరుదైన అవకాశం అన్నారు. ఈ కార్యక్ర మంతో మాకు దేశం, సమాజం పట్ల మా బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు.



అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

-డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

చెన్నారావుపేట, (సింగిడి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటరుగా నమోదు చేసుకోవాల ని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపు నిచ్చారు. చెన్నారావుపేట మండల కేం ద్రంలో మండల ఎమ్మెల్సీ కన్వీనర్ సంగెం శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టబ ద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి, వారి హక్కుల సాధనకు ఓటు ఒక శక్తి వంతమైన ఆయుధమని అన్నారు. నిరు ద్యోగం, విద్య, ఉపాధి అవకాశాలు సహా పట్టబ ద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి, వాటి పరిష్కారం కోసం పోరాడే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. పట్టభద్రుల తరఫున ప్రభుత్వాన్ని నిలదీసి, వారి సమ స్యల పరిష్కా రం కోసం కృషి చేసే బీజేపీ బలపరిచిన అభ్యర్థికి అవకాశం కల్పించా లని పిలుపుని చ్చారు.ఇప్పటివరకు ఓటు నమోదు చేసు కోని అర్హులైన పట్టభద్రులు అవసర మైన పత్రాలతో చెన్నారావుపేట కేంద్రానికి వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బం దులు ఎదురైనా బీజేపీ నాయకులు, కార్యక ర్తలు సహకారం అం దిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామె రుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు దుంకదువ్వ రంజిత, మండల ప్రధాన కార్యదర్శులు కీసర సాంబరాజు, మురహరి విజయ్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, వీరేం ద్రనాథ్, మండల యువమోర్చా అధ్యక్షుడు మేడి వంశీ, కార్యదర్శి కొండ్లే లక్ష్మీనారా యణ, మేడి సంతోష్, మరాటి ఉప్పలయ్య, శ్రవణ్, మహేందర్, నరేష్, రాకేష్, నవీన్, నారా యణ, శ్రీను, మెరుగు కుమార్, కరుణాకర్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలికల భద్రతకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించాలి: తెలంగాణ అంబేడ్కర్ సంఘం



భీమదేవరపల్లి (సింగిడి): పాఠశాలల్లో విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా రాప్తాడు మండలం అయ్యవారిపల్లి పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని గోపిక లక్ష్మిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించింది.ముల్కనూరులో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ.. బాధిత బాలికకు ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని, కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. పాఠశాలల్లో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థినులకు రక్షణ కల్పించాలని, నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వేముల జగదీష్, కొయ్యడ రమేష్, పొన్నాల వినోద్ కుమార్, అందే సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాన్ని సీజ్ చేసినందుకు నాపై తప్పుడు ఆరోపణ

ఎస్సై గండ్రాతి సతీష్



డోర్నకల్/మరిపెడ (సింగిడి): మరిపెడ ఎస్సై గండ్రతి సతీష్ ను వివరణ కోరగా బెల్లం వాహనాన్ని సీజ్ చేసినందుకుగాను నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారం టూ తెలిపారు .కేసు నమోదు చేసి వాహ నాన్ని సీజ్ చేయడంతో నిందితుడు బానోత్ కిషన్ నాపై ఆరోపణలు చేశా రని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరు గుతుందని తెలి పారు.కేసు నుండి తప్పించుకోవడం కోసమే పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.మరో వ్యక్తి పరారీలో ఉన్నారని వారిని కూడా పట్టుకోవడం జరుగుతుందన్నారు.

పిడుగుపాటు బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్

నష్టపరిహారం అందించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మాచర్ల కుమారస్వామి



భీమదేవరపల్లి (సింగిడి):: అర్ధరాత్రి పిడుగుపాటు ఓ కుటుంబాన్ని ఆందోళనకు గురిచేసింది. మండల కేం ద్రం లోని లింగం మొగిలి నివాసంపై పిడుగు పడటంతో ఇంటికి తీవ్ర నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మా చర్ల కుమారస్వామి వెంటనే బాధిత కుటుంబాన్ని పరా మర్శించి, జరిగిన నష్టాన్ని సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ విజ్ఞప్తితో స్పందించిన రెవెన్యూ అధికా రులు బాధితుల ఇంటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అం చనా వేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందిం చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా విద్యార్థినుల చెంతకే నిత్యావసర వస్తువులు

ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు.. ప్రారంభించిన సర్పంచ్ జ్యోతి ప్రకాష్.





నల్లబెల్లి, (సింగిడి): నల్లబెల్లి మండలం కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చదువు కుంటున్న విద్యార్థినులకు అవసరమైన నిత్యావసర వస్తువు లను,అం దుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల రెండో శనివారం, ఆదివారం విద్యార్థినులు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకునేందుకు వీలుగా ఈ స్టాల్‌ను అందుబా టులోకి తీసుకొచ్చారు. గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై స్టాల్‌ను ప్రారంభిం చారు.విద్యార్థినులు తమకు అవసరమైన వస్తువుల కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పాఠశాల ప్రాంగ ణంలోనే కొనుగోలు చేసుకునేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా బాలికలకు రోజువారీ అవసరమయ్యే వస్తువులు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేప ట్టడం అభినందనీయ మని పలువురు పేర్కొన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ స్టాల్ ద్వారా విద్యారి నులకు సౌకర్యం కలగడంతో పాటు మహిళా సంఘాల ఉత్ప త్తులు, వ్యాపార కార్యకలాపాలకు ప్రోత్సాహం లభించే అవకా శం ఉంది. ఇం దిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం, చేయడంతోపాటు వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నెల నిర్ణీత రోజుల్లో స్టాల్‌ను నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత, కోశాధికారి ముత్యాల మౌనిక, భారతమాత గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు తిరునగరి సుమాంజలి, మార్త వసంత, ఉపాధ్యక్షురాలు కొండ కరుణ, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఏపీఎం సుధాకర్, సీసీలు కొయ్యల యాకుబ్, కొలువల సాంబయ్య, వీవోఏలు పరుపాటి అరుణ, కొలగాని రవీందర్, గ్రామ సంఘం సభ్యులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సమీక్ష సమావేశం

పాల్గొననున్న పోచంపల్లి



నెక్కొండ, (సింగిడి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిపై నేడు నెక్కొండ మండ లంలో సమీక్ష సమావేశం నిర్వహించ నున్నా రు. శాసన మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావే శానికి హాజరుకా నున్నారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు నెక్కొండలోని మహేశ్వర గార్డెన్స్‌లో ఈ సమావేశం జరగ నుంది. మండ లంలోని అన్ని గ్రామాల్లో పట్టభద్రుల ఓటరు నమోదు వివరాలు, ఇప్పటివరకు నమోదైన ఓట్లు, నమోదు కార్య క్రమం పురోగతిపై సమీక్షిం చనున్నారు. ఈ సమావేశానికి గ్రామాల వారీగా ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలతో గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ఎమ్మెల్సీ గ్రామ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించడంపై సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు.

నూతన ఎస్సై గోవర్ధన్‌కు బీఆర్ఎస్ నాయకుల సన్మానం

చెన్నారావుపేట, (సింగిడి): చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌కు నూతనం గా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి. గోవర్ధన్‌ను గురిజాల, జి.జి.ఆర్. పల్లి, గుంటూరుపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కలిసి శాలువాతో సన్మానిం చా రు.ఈ సందర్భంగా నూతన ఎస్సైతో నాయ కులు పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరిం చాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో గుంటూరు పల్లి సర్పంచ్ బానోతు కవిత, క్లస్టర్ ఇన్‌చార్జ్, న్యాయవాది మో టూరి రవి, మాజీ ఎంపీటీసీ గడ్డం కొముర య్య,మాజీరైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమ ల్లు, మండల నాయకులు తూత్తూ రు రమేష్, బండారు చిన్న వెంకటే శ్వర్లు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, వార్డు సభ్యుడు గజ్జి రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, మండల యువజన విభాగం ప్రధాన కార్య దర్శి సంగెం శ్రీకాంత్, మండల నాయకులు ముదురు రమేష్, కత్తుల కుమారస్వామి, మర్థ నవీన్, బానోతు స్వామి పాల్గొన్నారు.



భంగల్ మండలంను కరువు మండలంగా ప్రకటించాలి

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నరసయ్య



ఆర్మూర్, (సింగిడి): నిజామాబాద్ జిల్లాలోని అతి వెనకబడిన ప్రాంతమైన బాల్కొండ నియోజకవర్గంలోగల భీంగల్‌మండలం అన్ని రంగాలలో, ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయ రంగంలో వెనుకబడిందని చెప్పుకోవచ్చు అని అన్నారు. ఈ ప్రాంతంలో వందకు వందశాతం వరి పండించే ప్రాంతం. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడం, ఎలీనీనో ప్రభావంతో బోరుబా వులేండిపోయి వరి పంటలు దెబ్బతిన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.కనీసం కరువు మండలం గా ప్రకటిస్తాదేమో అని రైతులు ఎదురు చూశారు. కానీ ఇప్పటివరకు ప్రకటించిన మండలాల్లో భీంగల్ మండలం లేకపోవడం నాయకుల నిర్లక్ష్యం, ఎమ్మెల్యే పట్ల పక్షపాత ధోరణి వహించడం వల్లే కరువు మండలం గా ప్రకటిం చలేకపోయారని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా వెంటనే భీంగల్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో,మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి భీంగల్ మండలాన్ని సస్య శ్యామలం చేయడానికి, వేముగంటి ప్రాజెక్టు లిఫ్టు, కాలేశ్వరం రివర్స్ పంపింగ్ ద్వారా బాల్కొండ నియోజకవ ర్గంలోని అన్ని లిఫ్టులను, పెద్దవాగు, కప్పల వాగు నింపి రైతులను ఆదుకున్న సంగతి ప్రజలందరికీ, రైతులందరికీ తెలుసన్నారు. మరి ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులకు కనీసం రైతులను ఆదుకునేందుకు కరువు మండలం గా ప్రకటించకపోవడం తో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు బుద్ధి రావడం లేదని విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతం నుండే పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు. కార్పొరేషన్ చైర్మన్లుగా బడా నాయకులుగా ఈరవత్రి అనిల్,మానాల మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి లు కొనసాగుతున్నప్పటికీ భీంగల్ మండల పరిస్థితులు వీరికి కనబడడం లేదా అని ప్రశ్నించారు.వేసవికాలం గతంలోనే తెలంగాణ రాష్ట్రం 46 డిగ్రీల వేసవి ఎండ తీవ్రత చవి చూసింది. ఎల్ నినో వల్ల మరో రెండు మూడు డిగ్రీలు పెరిగితే ప్రజలు తట్టుకోవడం కష్టం,కాంగ్రెస్ పాలకులు కచ్చితంగా సాగునీటి, తాగునీటి శాశ్వత ప్రణాళికాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భీంగల్ మండలాన్ని వెంటనే కరువు మండలం గా ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేదంటే ఈ ప్రాంతం నుండి ఉన్న కాంగ్రెస్ నాయకులందరూ మహేష్ కుమార్ గౌడ్, మానాల మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి, సునీల్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజునాయక్,ఇక్రమ్, సిద్ధపల్లి రాములు,జీసన్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఖిల వనపర్తిలో ఉచిత వైద్య శిబిరం



ధర్మారం (సింగిడి): మండలంలోని ఖి లవనపర్తి గ్రా మంలో ఈరోజు ఆ గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది 220 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,170 మందికి అవ సరమైన కంటి అద్దాలను ఎన్నారై కొలువుల దామోదర్ ఫౌం డేషన్ వారు అందించారు ఆయనకు ఈ సందర్భంగా సర్పంచ్ మోతే కనకయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతే కావ్యవెంకటస్వామి వార్డు సభ్యులు చాగంటి కుమార్ కలవేని లక్ష్మి తొట్ల అనిల్ జంగిలి లక్ష్మణ్ గట్టు స్వామి ప్రజలు పాల్గొన్నారు.

మధ్య నిషేధానికి గ్రామసభ



ధర్మారం,(సింగిడి): మండలంలోని ఖ మ్మరీఖాన్ పేట గ్రామం లో ఈరోజు మధ్య నిషేధానికి గ్రామస్తులందరూ సర్పంచ్ ఇరుగురాళ్ల మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ ద్వారా గ్రామంలో అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామంలో మద్యం గంజాయి గుట్కా సిగరెట్లు మత్తు పదార్థాలు అమ్మినట్ల యితే వారికి పదివేల జరిమానా ఉంటుందని అలాగే ఎవరైనా గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం ఇచ్చినట్ల యితే వారికి ప్రోత్సాహంగా 2000 రూపాయల నగదు బహు మతి అందిస్తామని అలాగే వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్

స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్ది వెంకటనారాయణ గౌడ్..

భీమదేవరపల్లి (సింగిడి): హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆదివారం దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి రెండవసారిగా ఏకగ్రీవంగా వైస్ చైర్మన్ పదవికి ఎన్నికైన సందర్భంగా వీరభద్ర స్వామిని దర్శించు కుని, ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.. ఎలినో ప్రభావం తగ్గి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ నారగోని నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు, ఆలయ అర్చకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



ఉపాధ్యాయ రంగానికి రవీందర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



దుగ్గొండి, (సింగిడి): ఉపాధ్యాయ రంగంలో విశేష సేవలం దించి పదవీ విరమణ పొందిన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ యువ నాయకుడు రాయిడి దుష్యంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయిడి దుష్యంత్ రెడ్డి మా ట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయ రంగంలో రవీందర్ రెడ్డి అందించిన సేవలు అభినంద నీయమని, ఆయన సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయ కమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్తుల ధర్నా

ఏళ్ళుగా ఎదురు చూస్తున్నా పూర్తి కాని రోడ్డు
రోడ్డు వెంబడి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్న ప్రజలు
మాజి జడ్పీటీసీ సాంబరావు ముందస్తు అరెస్ట్





కమలాపూర్, (సింగిడి): మండల కేంద్రం నుండి పంగిడిపల్లి గ్రామానికి రాక పోకలు సాగించాలంటే నరకయాతన పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఆ గ్రామానికి రోడ్డు బాగాలేదని వచ్చి పోయే వాహనాల వల్ల ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు గగ్గోలు పెడితే గతముడు నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగా రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులు అధికారులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా గత సంవత్సరం క్రితం కాంక్రీట్ వేశారు. కాని తారు రోడ్డు వేయకపోవడంతో కాంక్రీట్ నుండి ప్రయాణించే ప్రయాణికులు, గ్రామస్తులు, విద్యార్థులు, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాంక్రీట్ పై వెళ్లడంతో వాహనాల టైర్లు కూడా దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటునామని పలు మార్లు రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు మోర పెట్టుకున్న, ఆందోళనలు చేసినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. సదరు కాంట్రాక్టర్,అధికారులు రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలుపుతూ పలుమార్లు వాయిదాలు వేస్తూ దాటవేస్తున్నారని ఆరోపించారు. అదే గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు వలిగే సాంబారావు రోడ్డు నిర్మాణం జరపాలని కోరుతూ ఆదివారం నుండి ప్రజలతో కలిసి ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని తెలపడంతో అదే రోజు తెల్లవారుజామున మాజి జడ్పీటీసీని ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషనకు తరలించారు. ఆ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వలిగే కల్యాణి యుగేందర్ మహిళలు, గ్రామస్తులతో కలిసి ఆదివారం ఉదయం హుజురాబాద్ పర్కాల ప్రధాన రహదారిపై అంబేద్కర్ కూడలి వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. దింతో రహదారిపై పలు వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సి ఐ పి నవీన్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన కారులకు నచ్చ చెప్పి ఆందోళన విరమింప చేశారు. రోడ్డు నిర్మాణ పనులు జరిగేంత వరకు ఆందోళన విరమింప చేయమని ప్రతి రోజు ఎదో ఒక రూపంలో శాంతియుతంగా ఆందోళనలు కొనసాగిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

తెలంగాణ ఉద్యమ చరిత్రలో
చిరస్థాయిగా పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు..



ఉద్యమ నేతకు కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళి అర్పించిన పూర్వపు తెలంగాణ ఉద్యమకారులు





దుగ్గొండి , (సింగిడి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమనేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెంది మూడు నెలలు పూర్తయిన సందర్భంగా శనివారం నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పూర్వపు తెలంగాణ ఉద్యమకారులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన ఉద్యమ సేవలను, ప్రజా జీవితాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వపు తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ 2001లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో, ఆయన పిలుపును కార్యాచరణగా మార్చుకుంటూ తెలంగాణ సాధనే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన నాయకుడని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఓరుగల్లు కేంద్రంగా ప్రజా ఉద్యమాలకు పెద్ది సుదర్శన్ రెడ్డి కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు. ఉద్యమం ఉధృతంగా సాగిన సమయంలో కార్యకర్తలకు ధైర్యాన్ని నింపుతూ, ఉద్యమకారులను సమన్వయం చేస్తూ, తెలంగాణ సాధన కోసం అలుపెరుగని పోరాటం సాగించారని గుర్తుచేశారు. నర్సంపేట ప్రాంతంలో గులాబీ జెండా బలోపేతానికి ఆయన చేసిన కృషి, ప్రజలను ఉద్యమం వైపు నడిపించిన తీరు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక పోరాట స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. పదవులు, హోదాల కంటే ప్రజలతో ఉన్న అనుబంధానికే ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడని, కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలిచి వారి మనోధైర్యాన్ని పెంచిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం ఒక తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని, నర్సంపేట ప్రాంతంలో ఆయన వేసిన రాజకీయ, సామాజిక పునాదులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన ప్రజానాయకుడిగా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. నర్సంపేట అంటే ఉద్యమాల గడ్డ అని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రస్తావించిన ప్రతిసారీ ఆయన పేరు తప్పనిసరిగా గుర్తుకు వస్తుందని, ఆయన పోరాట పటిమ, నిబద్ధత, నాయకత్వ లక్షణాలు ఉద్యమకారులకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణ ఉద్యమానికి, నర్సంపేట రాజకీయ ప్రస్థానానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పెద్ది సుదర్శన్ రెడ్డి లేని లోటును అభివృద్ధి కార్యక్రమాల ద్వారా భర్తీ చేయాలని పూర్వపు తెలంగాణ ఉద్యమకారులు కోరారు. ఆయన ప్రారంభించిన అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగిస్తూ నర్సంపేట నియోజకవర్గానికి సముచిత ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గానికి చెందిన పూర్వపు తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళులర్పించారు.

మల్లూరు హేమాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

ఆదివారం సెలవు దినం కావడంతో స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తజనం



ములుగు ప్రతినిధి,(సింగిడి): ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లూరుశ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి ఆదివారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. నవంబర్ 1 ఆదివారం కావడంతో సెలవు దినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాని కిచేరు కుని స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారా యి. భక్తులు ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించు కున్నాయి. ప్రకృతి రమణీయత నడుమ కొలుపుదీరిన హేమాచల లక్ష్మీ నరసింహ స్వామివారినిదర్శిం చుకునేందుకు భక్తులు ఆసక్తి చూపారు. స్వామివారి దర్శనం అనంతరంభక్తులు ఆలయ పరిసరాల్లో కొంతసేపు గడిపి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం కావడంతో సాధారణ రోజులతో పోలిస్తే భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది.



మహారాష్ట్ర అత్యున్నత శిఖరంపై త్రివర్ణ పతాకం

- మౌంట్ కల్సూబాయ్‌ను అధిరోహించిన తెలంగాణ పర్వతారోహకుడు భుక్యా యశ్వంత్
- 'హర్ శిఖర్ పర్ తిరంగా' యాత్రలో 12 రాష్ట్రాల మైలురాయి పూర్తి
- ఏడు ఖండాల అత్యున్నత శిఖరాలను అధిరోహించడమే తదుపరి లక్ష్యం

దోర్నకల్ /మరిపెడ (సింగిడి): :తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువ పర్వతారోహకుడు భుక్యా యశ్వంత్ మరో అరుదైన ఘనత సాధించారు. మహారాష్ట్రలోని అత్యంత ఎత్తైన మౌంట్ కల్సూబాయ్ శిఖరాన్ని (1,646 మీటర్లు) అక్టోబర్ 30న విజయవంతంగా అధిరోహించారు. దేశంలోని 28 రాష్ట్రాల అత్యున్నత శిఖరాల పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలనే లక్ష్యంతో చేపట్టిన 'హర్ శిఖర్ పర్ తిరంగా' జాతీయ యాత్రలో భాగంగా ఈ విజయాన్ని సాధించారు. దీంతో ఇప్పటివరకు 12 రాష్ట్రాల అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ఘనత ఆయన సొంతమైంది. మౌంట్ కల్సూబాయ్ శిఖరాగ్రానికి చేరుకున్న యశ్వంత్ భారత జాతీయ పతాకంతో పాటు అస్సాం రైఫిల్స్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యత, సాయుధ దళాల పట్ల గౌరవాన్ని చాటిచెప్పారు.

పర్వతారోహణతో పాటు సామాజిక చైతన్యం...

యశ్వంత్ చేపట్టిన 'హర్ శిఖర్ పర్ తిరంగా' యాత్ర కేవలం పర్వతా రోహణకే పరిమితం కాకుండా సమా జంలో చైతన్యం తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో 'మత్తు పదార్థా లకు నో చెప్పండి.. జీవితానికి అవును చెప్పండి' అనే సందేశాన్ని ప్రచారం చేస్తున్నారు. బాలికల రక్షణ, విద్య, సమానత్వం, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ 'బేటీ బచావో.. బేటీ పడావో' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళు న్నారు. అదే విధంగా అడవుల సంర క్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, పర్యావ రణ హితం, బాధ్య తాయుత పర్యాట కంపై అవగాహన కల్పిస్తున్నారు.



ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువత ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధిం చాలని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ప్రోత్సహి స్తున్నారు. దేశ ఐక్యత, జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను పెంపొందించడం కూడా ఈ యాత్రలో భాగంగా కొనసాగిస్తున్నారు.

- ఏడు ఖండాల శిఖరాలే తదుపరి లక్ష్యం...

2020లో పర్వతారోహణ ప్రయాణాన్ని ప్రారంభించిన యశ్వంత్ ఇప్పటివరకు భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో 12 రాష్ట్రాల అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. అలాగే ప్రపంచం లోని ఏడు ఖండాల్లో మూడు ఖండాల అత్యున్నత శిఖరాలను అధిరోహిం చినట్లు వెల్లడించారు. మిగిలిన రాష్ట్రాల అత్యున్నత శిఖరాలతో పాటు ఏడు ఖండాల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి తన ప్రయాణాన్నికొనసాగిం చను న్నారు. మహారాష్ట్రలో ఈ యాత్ర విజయ వంతం కావడానికి ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్ సహకారం అందించింది. మౌంట్ కల్సూబాయ్ శిఖరాన్ని అధిరో హించడం ఆనందంగా ఉందని, దేశంలోని 28 రాష్ట్రాల అత్యున్నత శిఖరాలతో పాటు ఏడు ఖండాల అత్యున్నత పర్వతాలపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే వరకు తన లక్ష్యాన్ని కొనసాగిస్తానని యశ్వంత్ తెలిపారు. శిఖరాలను అధిరోహించ డమే కాదు.. సమాజానికి స్ఫూర్తిదా యక సందేశాలను చేరవేయడమే తన యాత్ర ప్రధాన ఉద్దేశమని యశ్వంత్ పేర్కొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

- అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు.

అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్.



దోర్నకల్ /మరిపెడ(సింగిడి): రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ షాపులు, అలాగే వివిధరకాల బియ్యం ప్రైవేటు దుకాణదారుల ద్వారా విక్రయాలు నిబంధనల ప్రకారం ధరలు నిర్వహించడం జరిగిందని, ఆట్టి ధరలను విస్మరించి అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ రకాల బియ్యం ప్రైవేటు షాపుల ద్వారా అమ్మే నిబంధనలో ప్రభుత్వ సూచనలు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట విక్రయాల ధరలు తెలంగాణ బిపిటి బియ్యం కిలో 66,తెలంగాణ సోనా బియ్యం కిలో 74,తెలంగాణ శ్రీరామ గోల్డ్ బియ్యం 79.గా నిర్ణయించడం జరిగిందని, రైస్ మిల్లర్లు, రైస్ టెండర్స్ దారులు, హోల్ సేల్ డిపో నిర్వాహకులు, రిటైలర్లు, నిర్ణయించిన గరిష్టదరకు మించకుండా బియ్యం విక్రయిం చాలని సూచించారు. వినియోగ దారుల నుండి నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలను విక్రయాల కేంద్రాల వద్ద బ్యానర్ రూపంలో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్ కోరారు.

గణపతి సచ్చిదానంద స్వామివారికి ఘన స్వాగతం

పూల వర్షంతో ఆధ్యాత్మిక స్వాగతం పలికిన గ్రామ ప్రజలు





మల్హర్,(సింగిడి): శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారు ధన్వాడ దత్తాత్రేయ స్వామివారి కార్యక్రమాన్ని ముగించుకుని కొయ్యూరు గ్రామం మీదుగా మంథనికి వెళ్తున్న సందర్భంగా కొయ్యూరులో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. కొయ్యూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి కొండ రాజమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐతరాజిరెడ్డి ఆధ్వర్యంలో రహదారి వెంట పూలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి, పూల వర్షం కురిపిస్తూ స్వామివారికి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ రాజమ్మ మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మల్హర్ మండల ప్రజలపై, ముఖ్యంగా కొయ్యూరు గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి రాకతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

37 ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన చిన్ననాటి మిత్రులు



భీమదేవరపల్లి (సింగిడి): మండలంలోని ముల్కనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988--89 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థా నిక ఎస్ఆర్కె పాఠశాలలో ఘనంగా జరిగింది. సుమారు 37 ఏళ్ల తర్వాత తాము చదువుకున్న బడి ఆవరణలో కలుసుకున్న చిన్ననాటి మిత్రులు ఒకరినొకరు ఆ ప్యాయంగా పలకరిం చుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్నేహితులంతా ఒకేచోట చేరి పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో తమ జ్ఞాపకాలను, నాటి అల్లరి పనులను, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. జీవిత ప్రయాణంలో ఎదురైన అను భవాలు, కష్టసుఖాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆటపాటలు, నృత్యాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. స్నేహబంధం మరింత బలపడేలా ఇకపై ఏటా క్రమం తప్పకుండా కలుసుకోవాలని ఈ సంద ర్భంగా పూర్వ విద్యార్థులు తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో ఆ బ్యాచ్‌కు చెం దిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రోగ్రామ్ కన్వీనర్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, కన్నయ్య, రవీందర్, చెన్నా మల్లేష్, శ్రీనివాస్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

ఆమేర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీ.. మంత్రివర్గంలో చోటు కల్పించాలి

సీనియర్ కాంగ్రెస్ నేత వెంకటేశ్వరరావు



మెట్‌పల్లి(సింగిడి): రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షే మం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని మెట్‌పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డి.వెంకటే శ్వరరావు కోరారు. పట్టణంలోని ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మైనార్టీల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా పేద ముస్లింలు, చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. శిథిలావస్థకు చేరిన షాదీఖానాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని, నామినేటెడ్ పదవుల్లో ముస్లిం మైనార్టీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. తెలంగాణలో గంగా-జమునా తెహజీబ్ సంప్రదాయాన్ని కాపాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

ఆమేర్ అలీఖాన్ సేవలకు గుర్తింపు ఏదీ?

సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ ఆమేర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీ పదవి కల్పించి మంత్రివర్గంలో సముచిత స్థానం ఇవ్వాలని వెంకటేశ్వరరావు కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆయన జిల్లాలు, నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ముస్లిం సోదరులు, మైనార్టీ సంఘాల నాయకులను ఏకతాటిపైకి తీసుకురావ డంలో కీలక పాత్ర పోషించా రని పేర్కొన్నారు. అబిద్ అలీఖా న్ ట్రస్ట్ ద్వారా కులమతాలకు అతీతంగా పేద విద్యార్థులకు విద్యా సహాయం అందించ డంతోపాటు గ్రూప్-1, గ్రూప్-2 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించారని గుర్తుచేశారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అధికారంలోకి రావడానికి ఆమేర్ అలీఖాన్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి రాజకీయంగా సముచిత గౌరవం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి, రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ఆయన సేవలను వినియోగించుకోవాలని కోరారు.

పశువైద్య శాఖలో ఖాళీల జాతర..

రైతులకు సేవలు కరువు!

వనపర్తి జిల్లాలో 41 పోస్టులు ఖాళీ.. ఆరు మంది అధికారులు ఇతర జిల్లాల్లో విధులు జీతం ఇక్కడ.. సేవలు మరోచోట! పశువైద్య సేవలకు ఆటంకం కలిగిస్తున్న సిబ్బంది కొరత ఖాళీల భర్తీ పై ప్రభుత్వానికి పట్టింపు లేదా..? రైతుల సమస్యలు పరిష్కరించేదెప్పుడు..?



వనపర్తి ప్రతినిధి, (సింగిడి): వనపర్తి జిల్లాలో పశువైద్య, పశుసంవర్ధక శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశువైద్య సేవలు అందించాల్సిన శాఖలో ఏకంగా 41 పోస్టులు ఖాళీగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు ఆరుగురు అధికారులు వనపర్తి జిల్లాలో జీతాలు తీసుకుంటూ ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీంతో జిల్లాలో పశువైద్య సేవల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పశువులపై ఆధారపడి జీవించే రైతులు, పాడి రైతులకు సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన కీలక శాఖలో ఇన్ని పోస్టులు ఖాళీగా ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పశువులకు అనారోగ్యం కలిగినా, అత్యవసర వైద్యం అవసరమైనా సరిపడా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోతే రైతులు ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్న ఎదురవుతోంది. ఒకవైపు 41 పోస్టులు ఖాళీగా ఉండగా, మరోవైపు జిల్లాలో జీతాలు పొందుతున్న ఆరుగురు అధికారులు ఇతర జిల్లాల్లో పనిచేస్తుండటం శాఖలో సిబ్బంది కేటాయింపులు, విధుల నిర్వహణపై అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో పనిచేయాల్సిన అధికారులు ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఇందుకు ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

జిల్లాలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖలో ఖాళీలు..

పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీపనగండ్ల, ఏదుల, అమరచింత, రేమద్దుల ప్రాథమిక పశు వైద్యశాలల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొత్తకోటలో పనిచేసే సర్జన్ నలగొండ లో పనిచేస్తూ వనపర్తిలో వేతనం పొందుతున్నారు. తిప్పడంపల్లి లో పనిచేస్తున్న సర్జన్ వికారాబాద్ లో, కల్వరాలలో పనిచేస్తున్న సర్జన్ హైదరాబాదులో, అప్పరాలలో పనిచేస్తున్న సర్జన్ సంగారెడ్డిలో పనిచేస్తూ వనపర్తి లో వేతనం పొందుతున్నారు. చిన్నంబావిలో పనిచేస్తున్న సర్జన్ పై చదువు కోసం సెలవులో ఉన్నారు. జిల్లా వెటర్నరీ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయి. కేతేపల్లి, రేవెల్లి పశు వైద్య ఉపకేంద్రాల్లో వెటర్నరీ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. శ్రీరంగాపూర్, తూముకుంట పశు వైద్య కేంద్రాల్లో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తిరుమలాపూర్ పశు వైద్య ఉపకేంద్రంలో పశువైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంది. కదిరేపాడు పశువైద్య ఉపకేంద్రంలో పనిచేస్తున్న అధికారి నల్గొండలో పనిచేస్తూ వనపర్తిలో వేతనం పొందుతున్నారు. ఆత్మకూరు, కొత్తకోట, అప్పరాల, వనపర్తి, చిమనగుంటపల్లి, వీపనగండ్ల, కల్వరాల, వెలగొండ, గోపాల్ పేట, నాగపూరు, పానగల్, సూగురు, పెద్దమందడి, గుమ్మడం, ఖిల్లా ఘణపురం వెటర్నరీ ఆసుపత్రుల్లో 15 వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లా వెటర్నరీ ఆసుపత్రిలో టైపిస్టు, డ్రైవర్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయి. మామిడిమాడ, వనపర్తి, వెల్టూరు, రేవల్లి, మీరాశి పల్లి, చిమనగుంటపల్లి, కొత్తకోట, వై శాఖపూర్, రేమద్దుల, పెద్దగూడెం, కదిరేపాడు పశువైద్య కేంద్రాల్లో ఆఫీస్ సబర్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

క్షేత్రస్థాయిలో పశు వైద్య సేవలకు అంతరాయం

ప్రభుత్వం పశుసంపద అభివృద్ధి, పాడి పరిశ్రమ ప్రోత్సాహం, రైతుల ఆదాయం పెంపు గురించి ప్రకటనలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పశు వైద్య సేవలకు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచకపోవడం అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. ఖాళీల కారణంగా పశు వైద్య సేవలు ఏ మేరకు ప్రభావితమవుతున్నాయో ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న 41 పోస్టులను భర్తీ చేయడంతో పాటు, ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు అధికారుల వ్యవహారంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. వనపర్తి జిల్లాకు కేటాయించిన సిబ్బంది జిల్లాలోనే సేవలందించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే పశువుల వైద్యం కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి కొనసాగుతూనే ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జిల్లాలో పశు వైద్య శాలల్లో, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఖాళీల వివరాలను ప్రభుత్వానికి నివేదించాలని, తక్షణమే అందుకు అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

కోతుల బీభత్సం..

పల్లెల్లో భయోత్పాతం!

గ్రామాలపై గుంపుల దాడులు.. వృద్ధులు, చిన్నారులే లక్ష్యం వరుస ఘటనలతో ప్రజల్లో ఆందోళన.. అధికారుల స్పందన కరువు ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల డిమాండ్









కోదాడ, (సింగిడి): కోతుల బెడదతో కోదాడ నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతంలో ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, పంట లను ధ్వంసం చేయడంతో పరిమితమైన కోతుల బెడద.. ఇప్పుడు మనుషులపై దాడులకు దిగే స్థాయికి చేరింది. గుంపులుగా గ్రామాల్లో సంచరి స్తూ కనిపించిన వారిపై విరుచుకుపడుతు న్నాయి. చిన్నారులు, వృద్ధులు, మహిళలు కోతుల దాడులకు గురవుతుండటంతో ప్రజలు బయ టకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఎప్పుడు ఎక్కడి నుంచి కోతులు దాడి చేస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. వరుస ఘటనలు చోటుచే సుకుంటున్నా సంబంధిత అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో కోతుల భయంతో పరుగెత్తిన నిశాంక్ కిందపడి మృతి చెందిన ఘటన మరింత విషాదాన్ని నింపింది. గ్రామంలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిపై కోతులు దాడికి దిగాయి. రత్నవరం గ్రామంలో వెంకటేష్ చెవిని కోతి కొరకడంతో గాయాలయ్యాయి మునగాల మండలం కలకోవ గ్రామంలో రెండు రోజుల క్రితం లింగమ్మ అనే వృద్ధురాలిపై కోతులు దాడి చేయడంతో తీవ్రంగా గాయ పడింది. . . అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో పాఠశాల వద్ద నాలుగేళ్ల చిన్నారి బృందాపై కోతి దాడి చేసి గాయపరిచిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. . ఇలా ఒక్కో గ్రామంలో ఒక్కో ఘటన చోటుచేసు ఓకుంటుండ టంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవు తున్నారు.

దాడులు జరుగుతున్నా.. చర్యలు శూన్యం!

కోతుల దాడులతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నా వాటి నివారణకు శాశ్వత చర్యలు తీసుకునే వారు కరువయ్యారని గ్రామస్థులు విమర్శిస్తు న్నారు. గ్రామాల్లో కోతుల గుంపులు యథేచ్ఛగా సంచరిస్తున్నా వాటిని నియంత్రించేందుకు సంబంధిత శాఖలు చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశా లలు, నివాస ప్రాంతాలు, రహదారుల వద్ద కోతుల సంచారం చిన్నారులు, వృద్ధులకు ప్రమా దకరంగా మారింది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి క్షేమంగా వస్తారా లేదా అన్న ఆందోళన కుటుంబ సభ్యుల్లో నెలకొంటోంది.

ప్రాణనష్టం జరిగాక స్పందిస్తారా?

కోతుల దాడుల్లో గాయపడిన ఘటనలు, కోతుల భయంతో జరిగిన ప్రమాదాలు వరుసగా వెలుగుచూస్తున్నా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ప్రజలకు ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. అటవీ, పంచా యతీరాజ్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గ్రామాల్లో పర్యటించి కోతుల సంచారాన్ని గుర్తించాలి. అవసరమైన చోట నిపుణుల సహకారంతో కోతులను సురక్షితంగా పట్టుకుని తరలించే చర్యలు చేపట్టాలి. ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోతుల బెడద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా గ్రామాల్లో కోతుల దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి శాశ్వత పరిష్కారం చూపుతారా? లేక మరో ఘటన జరిగే వరకు మౌనంగానే ఉంటారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

మునుగోడులో ముసలోళ్ల సూపు బాగుకోసం నిర్విరామంగా ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ

చూపు అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం కోమటిరెడ్డి లక్ష్మి మీ బాధ్యత నాదే ధైర్యంగా వెళ్లి కండ్లు చుయించుకొని రండి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





మునుగోడు, (సింగిడి): మునుగోడులో 18వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు. తన మాత్రు మూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గంలో, ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాదపడొద్దనే సదుద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు నియోజ కవర్గ వ్యాప్తంగా మంచి స్పందన వస్తోం ది..ఇప్పటి వరకు 17 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 13430 మందికి కంటి పరీక్షలు చేయించి 2859 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేసి, 6075 మందికి కండ్ల జోళ్లు పంపిణీ చేశారు.. ఈరోజు 18 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వ హించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆయన సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ సర్స్ కోమటిరెడ్డి లక్ష్మీ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. అనంతరం తన మాత్రుమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొత్తం 4 కౌంటర్లలో కండ్లను పరీక్షించుకుంటున్న ప్రుద్దులను, మహిళలను కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు ఆత్మీయంగా పలకరిస్తూ వైద్య శిబిరం జరుగుతున్న తీరును పరిశీలిం చారు. ఆపరేషన్లకు ఎంపికైన వుద్దులను ప్రుద్ద మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ నేనున్నానని భరోసా ఇచ్చారు. కంటి చూపు అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్య తో బాదపడకుండా వారికి మెరుగైన కంటి వైద్యం అందించడమే తమ ఫౌండేషన్ లక్షమని అన్నారు కోమటిరెడ్డి లక్ష్మీ. వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఒక్కరు తిన్నారా లేదా అని దగ్గరుండి చూసుకున్నా రు. ఆదివారం జరిగిన 18 వవిడత కంటి వైద్య శిబిరంలో 623 మందికి కంటి పరీక్షలు నిర్వ హించగా వారిలో 228 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక య్యారు. వీరిలో 109 మందిని వెంటనే హైదరాబాద్ లోని శం కరా కంటి ఆసుపత్రికి పంపిం చారు. ఫీనిక్స్ ఫౌండేషన్, శం కరా కంటి ఆసుపత్రి వారి సహ కారంతో కోమటిరెడ్డి సుశీల మ్మ ఫౌండేషన్ ఉచిత కంటి వై ద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపాలి కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు



ములుగు ప్రతినిధి, (సింగిడి): కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంతో పాటు ములుగు ఆర్డీవో, ఎంపీడీవో కార్యాల యాల్లో ప్రజావాణి కార్యక్రమా న్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ అధికారులు, మండల స్థాయిలో మండల అధికారులు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ కేసు పంజాగుట్ట నుంచి సిద్దిపేటకు బదిలీ

వన్‌టౌన్‌లో ఎఫ్ఐఆర్ నం. 496/2026 నమోదు। పాత ఎఫ్ఐఆర్‌తో పోలిస్తే అదనంగా 6 సెక్షన్లు

సిద్దిపేట, (సింగిడి): సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన గాదగోని చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫోన్ ట్యాపింగ్ ఫిర్యాదుకు సంబంధించిన కేసు హైదరాబాద్‌లోని పంజా గుట్ట పోలీస్ స్టేషన్ నుంచి సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయింది. ఘటనాస్థల పరిధి ఆధారంగా కేసును స్వీకరించిన వన్‌టౌన్ పోలీసులు 31-10-2026న క్రైం నం. 496/2026గా నమోదు చేశారు. కొత్త ఎఫ్ఐఆర్‌లోని నిందితుల జాబితాలో క్రమసంఖ్య 1 వద్ద తన్నీరు హరీష్ రావు పేరు ఉంది. క్రమసంఖ్య 2 వద్ద మాజీ డీసీపీ రాధాకిషన్ రావు పేరుతో పాటు "ఇతరులు" అని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్‌తో పాటు తన భార్య ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆరోపిస్తూ చక్రధర్ గౌడ్ 01-12-2024న ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు క్రైం నం. 1205/2024 నమోదు చేశారు. పంజాగుట్టలో తొలుత నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌తో పోలిస్తే, సిద్దిపేట వన్‌టౌన్ ఎఫ్ఐఆర్‌లో అదనంగా 6 సెక్షన్లు ఉన్నాయి.

విషజ్వరాలు విజృంభించే వేళ..!

పారిశుధ్యంలో నిర్లక్ష్యం ఏలా..?

వరంగల్ రోడ్, మల్లంపల్లి రోడ్, మాదన్నపేట రోడ్లకు ఇరువైపుల మురికికూపాలు ఇబ్బంది పడుతున్న పాదచారులు మాదన్నపేట రోడ్ వ్యాపారాలపై తీవ్ర ప్రభావం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పాలకులు,అధికారులు ఇప్పడికి అయినా చైర్మన్, కమిషనర్ స్పందించాలి





నర్సంపేట(సింగిడి): ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేసే తరుణంలో నర్సంపేట పట్టణంలో పారిశుధ్యం పడకేసింది. పాలకులు,అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పట్టణంలోని ప్రధాన రహదా రులు అధ్వాన్నంగా తయారయ్యాయి. ముఖ్యం గా వరంగల్ రోడ్, మల్లంపల్లి రోడ్, మాదన్నపేట రోడ్లకు ఇరువైపుల మురికికూపాలు దర్శనమిస్తు న్నాయి. రోడ్లపై డ్రైనేజీ నీరు చేరడం, చెత్తాచెదా రం పేరుకుపోవడంతో తీవ్రమైన దుర్వాసనలు వెళ్లువేతుతున్నాయి. ఇది కాస్తా దోమల ఉత్పత్తి కేంద్రంగా మారి, స్థానికులను రోగాల బారిన పడేసే ప్రమాదం పొంచి ఉంది. జాతీయ రహదారి అయినా వరంగల్ రోడ్ , మల్లంపెల్లి రోడ్లోని జ్యోతిబాస్ నగర్ ప్రాంతంల్లో రోడ్ల పక్కన డ్రైనేజీ నీరు నిలిచిపోయి, చెత్తాచెదారంతో, పూర్తిగా నిండిపోయింది. పారిశుధ్య వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి, ఇరువైపులకు చేరుకొని నల్లటి రంగులోకి మారి మురుగునీరు రోడ్డు పక్కన నిల్వ ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి దీనితో డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ లాంటి అంటు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. అటు మాదన్నపేట రోడ్డులో కూడా అదే అద్వానమైన పరిస్థితి నెలకొంది కాల్వలలోని మురికి నీరు రోడ్లపై చేరడంతో సాధారణ ప్రజలు, దుకాణాల వద్దకు వచ్చే మహిళలు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రోడ్లు దాటడానికి యువకులు చెట్లను, గోడలను పట్టుకుని సర్కస్ ఫీట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని దుకాణాలు అయితే గిరాకీలు లేక దుకాణాలు మూసి వేసుకునే దుస్థితి ఏర్పడింది. నిత్యం వందలాది మందితో కళకళలాడే మాదన్నపేట రోడ్డు నేడు ఎవరూ లేక బోసిపోతుంది. ఈఎంఐ, నెలవారి చిటీలకు భయపడి దుకాణాలు తెరిస్తే వ్యాపార సముదాయాలు, కిరాణా దుకాణాలు ముందు మురుగునీరు నిలిచి ఉండటంతో గిరాకీ కావడం లేదని వ్యాపారులు, తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డున ఇంత దారుణమైన పరిస్థితి నెలకొన్నా, మున్సిపల్ అధికారులు కానీ, పారిశుధ్య సిబ్బంది కానీ పట్టించుకోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే పూడికతీత పనులు చేపట్టి, నిలిచిన మురుగునీటిని తొలగించి పట్టణ ప్రజలను డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ లాంటి అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు



ప్రజలకోసం పనిచేసే వ్యక్తే రాజకీయాలలో ఉండాలి

గట్టుప్పల్‌మండలాన్నిరాబోయేరెండు సంవత్సరాలలో అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తాం శ్రీ బీరప్పగొర్రెల పెంపకందారుల సహకార సంఘం నూతన భవనాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



మునుగోడు, (సింగిడి): మునుగోడు నియోజకవర్గం, గట్టుపల్ మండల కేంద్రంలో కురుమ సంఘానికి చెందిన శ్రీ బీరప్ప గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం నూతన భవ నాన్ని ప్రారంభించారు మునుగోడు శాసనసభ్యులు కోమట ిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అనంతరం నూతన భవన ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సంద ర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడు తూ,మంచి పేరు ఉంటే శత్రువులు ఎక్కువైతున్నారని అన్నారు.ప్రస్తుత సమాజంలో మంచితనాన్ని ఓర్చుకోలేని పరిస్థితి ఉంది.నేను కూడా మీలాగే సామాన్య కార్యకర్తలాగనే ఉండి నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలిపారు. వయసు పై పడిన వారికి అండగా ఉండాలి అందుకే, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వయసు పైబడిన వారికి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం.కురుమ సంఘానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా! అభివృద్ధి కోసం అధికార పార్టీలో ఉన్న ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే లాగా కొట్లాడాల్సి వస్తుంది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేదు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉండడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం. అభివృద్ధి పేరు మీద ప్రాజెక్టుల పేరు మీద లక్షల కోట్ల అప్పు చేసింది బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్,వాళు ్ల చేసిన అప్పులకు ఇప్పటి ప్రభుత్వం బాధ అనుభవిస్తుంది. ఎమ్మెల్యేగా వచ్చింది నియోజకవర్గ అభివృద్ధి కోసమని,నిన్న మొన్న కొత్త బిచ్చగాళ్లు వచ్చి గంగిరెద్దుల ఆట ఆడుతూ, పాట పాడుతూ, షో చేస్తున్నారు. ఆటే ఆడుకొరి, పాటే పడుకోరి కానీ ఇస్తాను సారంగా మాట్లాడితే సహించేదే లేదని హెచ్చరించారు. ప్రపంచం మొత్తం ముసుగోడు వైపు చూసేలా చేసిన, అభివృద్ధి చేయాలంటే నిధులు కావాలి. పది సంవత్స రాలు అప్పుల పాలు చేసి గూటికాడి నక్కల ఎదురు చూస్తోంది టిఆర్ఎస్ పార్టీ.నేను రాజకీయాలలో ఉన్నంతవరకు ప్రాణం పోయినా తప్పు చేయను అవినీతి చేయనీయను, పేద ప్రజలకు న్యాయం చేయాలంటే అవినీతి పోవాలి. ఈ అవినీతి మహ మ్మారిని తరిమేయాలి. తెలంగాణలో పంచాయతీ సెక్రెటరీ నుండి చీఫ్ సెక్రటరీ వరకు పైసలు లేనిది ఎవరు పనిచేయట్లేదు. గ్రామాలలో తాగుడు సంస్కృతి పెరిగిందని బెల్ట్ షాపులను నిర్మూలిస్తు న్నాం. తాగి తాగి కుటుంబాలు చిన్నబిన్నం అవుతు న్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపులు నిర్మూలి స్తామని మేనిఫెస్టోలో పెట్టింది కాబట్టి,ముసుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను నిర్మూలిస్తున్నాం. రాజకీయాలు మారాలి, నాయకులు మారాలి, వ్యవస్థ మారాలి అప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది. నన్ను ఎవరు ప్రలోభ పెట్టలేరు నేను ఎవరికి లోంగను నేనున్నది మునుగోడుని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి సరైన సహకార అందక పోవడంతో అభివృద్ధి కొంత వెనుకబడు తుంది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూసుకుంట్ల డిండి నుండి నీళ్లు తీసుకురాలేదు.నీళ్లు ఎక్కడినుండి తీసుకురావాలనేది కేసీఆర్ కు ఆలోచన చేయలేదు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సిగ్గు శరం ఏమైనా ఉందా!పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం పీకారు మీరు,శివన్నగూడెం కి ఎక్కడ నుండి నీరు తీసుకురావోలో కూడా డిసైడ్ చేయలేదు మీరు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి,, ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి క్యాబినెట్లో చర్చించి ఏ దుల నుండి నీళ్లు తీసుకొస్తున్నాం. కనీసం గట్టుప్పల్ని మండలం చేయలేకపోయావు నీ సక్కదానానికి, నా రాజీనామా తోనే గట్టుప్పల్ మండలం అయింది చండూరు రెవెన్యూ డివిజనల్ అయ్యింది. సొల్లు మాటలు మాట్లాడవద్దు ప్రభాకర్ రెడ్డి. ప్రజలకు అవసరం వచ్చే మాటలు మాట్లాడు. ముతి, మతి తప్పిన మాటలు మాట్లాడకు, ప్రజల కోసం పనిచేసే వ్యక్తే రాజకీయాల్లో ఉండాలి. గట్టుప్పల్ మండలాన్ని రాబోయే రెండు సంవత్సరా లలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.



ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం



ఆ టైమ్‌లో మానసికంగా

పూర్తిగా కుంగిపోయా..

లవ్ బ్రేకప్‌పై రెజీనా షాకింగ్ కామెంట్స్

ప్రేమ, నమ్మకద్రోహం అండ్ మానసిక వేదన గురించి తాజా ఇంటర్వ్యూలో హీరోయిన్ రెజీనా కసాండ్రా చేసిన కామెంట్స్ ప్రజెంట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. ఆమె నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మూకుత్తి అమ్మన్-2'. నయనతార అమ్మవారుగా, సుందర్ సి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రిలీజ్‌కు ఉండగా.. వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటి రెజీనాకసాండ్రా.. తన వ్యక్తిగత జీవితం, బాధాకరమైన బంధం, తన అనుభవాల గురించి బహిరంగంగా మాట్లాడారు. ఈ సందర్భంగా తన గత ప్రేమబంధం 2020లో ముగిసిందని రెజీనా వెల్లడించారు. ఆ సమయంలో తాను తీవ్రమైన నమ్మకద్రోహానికి గురయ్యానని, అది తనను మానసికంగా పూర్తిగా కుంగదీసిందని ఆమె పేర్కొన్నారు. ఆ బాధ నుంచి కోలుకునే క్రమంలో తాను ఎంతో తీవ్రమైన మానసిక సంఘర్షణ ఎదుర్కొన్నట్లు వివరించింది. ఆ కష్టకాలం తర్వాత, కొంతకాలం పాటు ప్రేమబంధాలకు దూరంగా ఉండి, తనపై తాను దృష్టి పెట్టాలని రెజీనా నిర్ణయించుకున్నట్లు తెలిపిన ఈమె.. ఇప్పుడు తన పూర్తి దృష్టి మొత్తం సినిమాలపైనే ఉందని చెప్పుకొచ్చింది.

singidinews@gmail.com

'RC17

చిరంజీవి క్లాప్‌తో అట్టహాసంగా ప్రారంభమైన సుకుమార్ - రామ్ చరణ్ సినిమా



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించిన 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'RC17'. మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న.. పూజా కార్యక్రమాలు నేడు సినీ ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ గ్రాండ్ ఓపెనింగ్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వయంగా క్లాప్ కొట్టి ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

RC17 ప్రయాణం 'మెగా క్లాప్'తో మొదలైందంటూ మేకర్స్ ఓ వీడియోను కూడా షేర్ చేశారు. అయితే ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యుత్తమ నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తున్నాయి. పూజా కార్యక్రమాలు పూర్తి కావడంతో, త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలుకానుంది. అయితే చిత్రంలో రామ్ చరణ్ సరసన నటించే హీరోయిన్ ఎవరనే దానిపై మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయకుండా సస్పెన్స్ మెయింటైన్ చేస్తున్నారు. దీంతో ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ అయింది.

ఈ సినిమా హిట్ అయితే మరిన్ని మంచి మూవీస్ వస్తాయి..



కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా పేరు తెచ్చుకున్న ధీరజ్ మొగిలినేని.. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రూపొందిస్తున్న చిత్రం 'సమ్మర్ హాలిడేస్'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబర్ 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఇంటర్వ్యూలో పాల్గొని సినిమా విశేషాలు పంచుకున్నాడు ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని. 'ఈ కథ విన్నప్పుడు మనసును హత్తుకుంది. నా రియల్ లైఫ్, నా చైల్డ్ హుడ్ మెమొరీస్ గుర్తుకువచ్చాయి. ఈ సినిమాలో అమ్మమ్మ పాత్రలో జయసుధ చెప్పే డైలాగ్స్ మా అమ్మమ్మ చెప్పినట్లు, వాసుకి గారు చెప్పే మాటలు మా అమ్మ చెప్పినట్లు అనిపించాయి. నాతో పాటు ప్రేక్షకులకు కూడా అదే ఫీల్ కలుగుతుందని నమ్మాను. ఈ కథలో చిన్నపిల్లల పాత్రలను టీనేజ్‌లోకి మార్చి ఒక లవ్ స్టోరీ పెట్టి కమర్షియల్‌గా మార్చవచ్చు

ప్రేమ్ రోత్ కోసం ఇంట్లో కూర్చోలేను..

సినీ కెరీర్‌పై మానుషి చిల్లర్ సంచలన కామెంట్స్

చిన్న వయసులోనే 'మిస్ వరల్డ్' కిరీటాన్ని గెలుచుకుని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ మానుషి చిల్లర్. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్‌లో నటిగా, ఫ్యాషన్ ఐకాన్‌గా, ఎంటర్‌ప్రెన్యూర్‌గా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్‌ను రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సినీ కెరీర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సినీ పరిశ్రమలో తాను నేర్చుకున్న పాఠాల గురించి మాట్లాడుతూ.. ఇండస్ట్రీలోకి కొత్తగా వచ్చినప్పుడు అందరి సలహాలు వినేదాన్నని, కానీ అనుభవం పెరిగే కొద్దీ సొంత నిర్ణయాలు తీసుకోవడమే ఎక్కువ సంతోషాన్ని ఇస్తుందని మానుషి తెలిపింది. వెనకల ఎలాంటి సినిమా బ్యాక్‌గ్రౌండ్ లేనప్పుడు మన కోసం ప్రత్యేకంగా రోల్స్ రాసేవారు ఉండరని, అందుకే పర్‌ఫెక్ట్ డ్రీమ్ రోల్ కోసం ఇంట్లో కూర్చుని ఎదురుచూడటం కంటే, మనల్ని ముందుకు తీసుకెళ్లే అవకాశాలను పయోగించుకోవడమే తెలివైన పని అని స్పష్టం చేసింది. అలాగే మిస్ వరల్డ్ విజయం అందించిన ఆర్థిక స్వేచ్ఛ వల్ల నటనపై ఎలాంటి ప్రెజర్ లేకుండా స్వేచ్ఛగా సినిమాలు ఎంచుకోగలుగుతున్నానని వివరించింది. ఇక విక్రాంత్ మస్సేతో కలిసి నటించిన తన రాబోయే రొమాంటిక్ థ్రిల్లర్ 'స్నాప్' గురించి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ కోసం తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని తెలిపింది. ముంబైలో తాను విన్న అత్యంత ఆసక్తికరమైన స్క్రిప్ట్‌లలో ఇది ఒకటని, చివరి నిమిషం వరకు సస్పెన్స్ కొనసాగుతూ ప్రేక్షకులను థ్రిల్ చేస్తుందని ఆమె చెప్పుకొచ్చింది.

సినిమా సింగిడి
Cinma Singidi
సోమవారం
2-11-2026

తెరపై మాత్రమే రావడణుడిని..

ఆసక్తికరంగా యశ్ కామెంట్స్



'కేజీఎఫ్' సినిమాలతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు తెచ్చుకున్న కన్నడ స్టార్ యశ్.. ఇప్పుడు 'రామాయణ'తో చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రముఖ డైరెక్టర్ నితీష్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీలో యశ్ రావణుడి పాత్రను పోషిస్తుండగా.. తాజా ఇంటర్వ్యూలో తాను ఈ పాత్ర పోషించడంపై పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "రామాయణ' సినిమాలో నేను రావణుడి పాత్ర పోషిస్తున్న విషయాన్ని పిల్లలకు చెప్పినప్పుడు వారు ఆశ్చర్యపోయారు. అంతేకాకుండా.. రావణుడిగా ఎందుకు నటిస్తున్నావు? రాముడి పాత్రలో నటించొచ్చు కదా? అని అడిగారు. దీంతో వాళ్లకు రాముడి గొప్పతనం గురించి వివరించి.. మనం రాముడిని అనుసరించాల్సిందే అని తెలిపాను. రావణుడికి అందం, శక్తి, జ్ఞానం వంటి ఎన్నో గొప్ప లక్షణాలు ఉన్నప్పటికీ, రాముడి ధర్మం, విలువలు అంతకంటే గొప్పవి. జీవితంలో విజయం సాధించాలంటే రాముడి వ్యక్తిత్వంలోని గొప్ప లక్షణాలను, ఆయన అనుసరించిన విలువలను ఆదర్శంగా తీసుకోవాలి అని వాళ్లకు చెబుతూనే.. నిజ జీవితంలో నేను రాముడిని, తెరపై రావణుడిని' అని చెప్పినట్లు గుర్తుచేసుకున్నారు యశ్. ప్రస్తుతం ఆయన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737